**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:168 | శుక్రవారం జనవరి 9, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు



వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల దగ్గరి నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. వీధి కుక్కల అంశం పై గురువారం కూడా విచారణ జరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో

# భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

### కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!



ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది . ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.

ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. పేజి 2లో

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

### ఈడీ సంచలన వ్యాఖ్యలు



2లో

## మాడుగుల హల్వా..

### టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు



గుంటూరు కలెక్టరేట్: గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన – అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. పేజి 2లో ▶

# పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్: ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశా రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు.

“అన్ని తీర ప్రాంత జిల్లాల్లో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ. 5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. పేజి 2లో

- ట్రూఅప్ ఛార్జీల భారం నిలిపివేత: గత ప్రభుత్వం హయాంలో విధించిన 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించింది.
- ధర తగ్గింపు: యూనిట్ విద్యుత్ ధరను 5.19 నుంచి 4.90కి తగ్గించారు.
- పరిశ్రమలకు చేయూత: 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఫెర్రో అల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పించాలని నిర్ణయించారు.

## హైదరాబాద్‌లో భారీగా చైనా మాంజా పట్టివేత



హైదరాబాద్: నగరంలో నిషేధిత చైనా మాంజాను అధికారులు భారీగా పట్టుకున్నారు. దీని విలువ రూ. 1.2 కోట్లు ఉంటుందని అంచనా. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి దుకాణాదారులు చైనా మాంజాను తెప్పించే క్రమంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై నిషేధం ఉన్నప్పటికీ దుకాణాదారులు దీన్ని తెప్పిస్తున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో అవి తెగి మాంజా గాలిలో వేలాడుతున్నాయి. దీంతో వాహనాలపై ప్రయాణించేవారికి చుట్టుకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

# వైకాపాలా రప్పా రప్పా విధానం మనది కాదు

- ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి
- సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి
- మంత్రులతో లోకేశ్ వెల్లడి



2లో..

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్



2లో..

## చెట్టును ఢీ కొన్న కారు... నలుగురు విద్యార్థుల దుర్మరణం



శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ వర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌గా గుర్తించారు. నక్షత్ర అనే విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా మోకిల నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# తిరుమలలో పెరిగిన రద్దీ



వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.69 కోట్లు

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

### వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం





రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. పేజి 2లో

## పరకామణి కేసు.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు




అమరావతి: పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై.. తితిదే, పోలీసు అధికారులు కేసును బలహీనపర్చారని హైకోర్టు వ్యాఖ్యానించింది. సీఐడి, ఏసీబీ నివేదికల్లో నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు స్పష్టమవుతోందని న్యాయస్థానం తెలిపింది. రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగి పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది. పేజి 2లో

## అమెరికా పడవలను ముంచేయాల్సి వస్తుంది జాగ్రత్త..! రష్యా వార్నింగ్



రష్యా జెండాతో ఉన్న వెనెజువెలా చమురు నౌకను అమెరికా సీజ్ చేయడంతో (ఖూ ాావఅఓబతీవ ాట =బంంఖు ఎవంంవశ్రీ) ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై ఇప్పటికే పుతిన్ సర్కారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. తాజాగా రష్యా చట్టసభ్యుడొకరు దీనిపై మాట్లాడుతూ.. అగ్రరాజ్యానికి గట్టి హెచ్చరికలు చేశారు. అవసరమైతే అమెరికా పడవలను ముంచేస్తామని హెచ్చరించారు.

"ఏం చేసినా మాకు శిక్ష పడదు అన్న అతివిశ్వాసంతో అగ్రరాజ్యం (ఖూూ) ప్రవర్తిస్తోంది. ప్రతీకార చర్యలతో అమెరికాను అడ్డుకోవాలి. అంతర్జాతీయ చట్టాలను ఇలాగే ఉల్లంఘిస్తే మిలిటరీ దాడులను ఎదుర్కోడానికి ఆ దేశం సిద్ధంగా ఉండాలి. అవసరమైతే టార్పిడోలతో దాడులు చేయడం, అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయడం వంటివి చేయాల్సి వస్తుంది" అని రష్యా (=బంంఖు) చట్టసభ్యుడు అలెక్సీ జురావ్లెవ్ అన్నారు.

ఇదిలాఉండగా.. ఈ నౌక స్వాధీనానికి సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్‌గార్డ్ విడుదల చేసింది. అమెరికా రక్షణశాఖ, తీర రక్షక దళం సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రష్యా నౌక మ్యారినెరా (పాత పేరు బెల్లా-1)ను సీజ్ చేసినట్లు అందులో పేర్కొంది. అమెరికా భద్రత, అంతర్జాతీయ చట్టాలను పరిరక్షంచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాసుకొచ్చింది.

ఐస్‌లాండ్ దక్షిణ తీరానికి 190 మైళ్ల దూరంలో ఈ నౌకను స్వాధీనం చేసుకున్నారు. హెలికాప్టర్ నుంచి అమెరికా మెరీన్లు (సైనిక సిబ్బంది) నౌక పైకి దిగి.. అందులోని సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహకరించడం గమనార్హం. అమెరికా ఈ దాడి చేసే సమయానికి రష్యా దళం అక్కడికి సమీపంలోనే ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు ఏ దేశపు జెండా లేని మరో నౌక సోఫియాను కూడా అమెరికా దళాలు సీజ్ చేశాయి.

## క్యాసినోల నుంచి పుట్టుకొచ్చి.. రూ.వేల కోట్లు కొల్లగొట్టి!



భారీస్థాయిలో ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్ నడుపుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న చైనా బిజినెస్ టైకూన్ చెన్ జీని కంబోడియా ఇటీవల అరెస్టు చేసింది. అతడిని స్వదేశానికి అప్పగించింది. ఆన్‌లైన్ మోసాల కోసం అతడి సంస్థ.. మానవ అక్రమ రవాణా బాధితులనూ సిబ్బందిగా నియమించుకున్నట్లు అమెరికా, బ్రిటన్ అధికారులు ఆరోపించారు. ఈ పరిణామాలతో ఆగ్నేయాసియా అడ్డాగా కోరలు చాచిన సైబర్ నేర ముఠాల వ్యవహారం మరోసారి వార్తల్లో నిలిచింది.

హలో.. పార్ట్‌టైం జాబ్ కావాలా?.. ఇలా సాధారణ సందేశాలతో ఈ సైబర్ మోసాలు (జఎవతీ జతీఅఎవ) మొదలవుతాయి. ఈ సందేశాల వెనుక.. బలవంతంగా పనిచేస్తున్న కార్మికులు ఉంటారు. రోజూ వందలాది మెసేజెస్ పంపుతారు. రిప్లై వచ్చిందా.. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడి బాధితుల నగదు కొల్లగొడుతారు. ఒక్క 2024లోనే ఆగ్నేయాసియా స్కామ్‌ల బారినపడి అమెరికన్లు దాదాపు 10 బిలియన్ డాలర్లు కోల్పోయినట్లు ప్రభుత్వ వర్గాల అంచనా.

ఐరాస 2023 నాటి ఓ నివేదిక ప్రకారం.. మయన్మార్‌లో దాదాపు 1.20 లక్షలమంది సైబర్ ముఠాల చెరలో ఉన్నారు. కంబోడియాలో దాదాపు లక్షమంది ఉన్నారు. వీరిలో కొందరిని అక్రమంగా రవాణా చేసి తీసుకొస్తారు. మరికొందరిని అధిక వేతనాలు, సులభమైన ఉద్యోగాల పేరిట నమ్మించి రప్పిస్తారు. 56కు పైగా దేశాల కార్మికులు ఈ ఊబిలో కూరుకుపోయారు. రోజుకు 12- 16 గంటల పాటు పనిచేయాల్సిందే. టార్గెట్ చేరుకోకపోతే.. శారీరక వేధింపులు, ఇతర శిక్షలు తప్పవు. పారిపోకుండా ఉండేందుకు ముందుగానే వారి పాస్‌పోర్ట్‌లను లాగేసుకుంటారు.

ఆన్‌లైన్ మోసాలవైపు మళ్లించారు..

గత పదేళ్లలో ఆగ్నేయాసియాలో.. ముఖ్యంగా సంపన్న చైనీస్ జూదగాళ్ల కోసం అనేక క్యాసినోలు పుట్టుకొచ్చాయి. కొవిడ్ కారణంగా అనేక దేశాలు రాకపోకలపై ఆంక్షలు విధించడంతో.. ఇక్కడికి వచ్చేవారు తగ్గిపోయారు. దీంతో.. కొంతమంది క్యాసినో యజమానులు తమ వ్యాపారాన్ని ఆన్‌లైన్ మోసాల వైపు మళ్లించారు. దీంతో సైబర్ నేర కార్యకలాపాలు తీవ్రతరమయ్యాయి.

ఈ ముఠాల కార్యకలాపాలు చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లోని పెద్ద పెద్ద భవనాల నుంచి కొనసాగుతాయి. అక్కడే కార్మికులకు వసతి కల్పిస్తారు. దుకాణాలు, వినోద కేంద్రాలు కూడా ఉంటాయి. రకరకాల స్కామ్ కంపెనీలు పక్కపక్కనే పనిచేస్తాయి. సాధారణ ఆఫీస్ భవనాల్లో, నగరాల్లోని అద్దె ఇళ్లలోనూ కొన్ని చిన్నపాటి స్కామ్ సెంటర్లు నడుస్తుంటాయి. చాలా వాటికి స్థానికంగా శక్తిమంతమైన వ్యక్తులు రక్షణ కల్పిస్తుంటారు.

మయన్మార్‌లోని కేకే పార్క్ అనే సైబర్ నేరాల అడ్డాపై గత ఏడాది అక్టోబరులో సైన్యం పెద్దఎత్తున దాడులు నిర్వహించింది. ఆ సమయంలో దాదాపు 1500 మంది కార్మికులు పొరుగునే ఉన్న థయ్‌లాండ్‌లోకి పారిపోయారు. ఇందులో భారత్, చైనా, ఫిలిప్పీన్స్, వియత్నాం, ఇథియోపియా, కెన్యా తదితర దేశాలకు చెందినవారు ఉన్నారు. అయితే, మయన్మార్‌లోని ఇతర కేంద్రాలు మాత్రం ఇప్పటికీ ఎలాంటి ఆటంకం లేకుండా నడుస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

### కృత్రిమ మేధ వాడుతూ..

ఈ సైబర్ కేటుగాళ్లు.. క్రిప్టోకరెన్సీ, పెట్టుబడి స్కామ్‌లు, రొమాన్స్ ట్రిక్స్ తదితర మోసాలకు పాల్పడుతుంటారు. సందేశాలను అనేక భాషల్లోకి అనువదించేందుకు కృత్రిమ మేధ (ూాతీఅటఅఎఖుశ్రీ ×శ్వశ్రీశ్రీఅస్త్రవఅఎవ)ను ఉపయోగిస్తారు. "అప్పుడప్పుడు అధికారులు చర్యలు తీసుకున్న సమయంలో కొంతమంది కార్మికులు విడుదలవుతారు. కానీ.. అసలైన వ్యక్తులు తప్పించుకుంటారు. వేర్వేరు ప్రదేశాల్లో కొత్త స్కామ్ కేంద్రాలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ప్రధాన నేరస్థులు.. ముఖ్యంగా చైనీస్ మాఫియా గ్రూపులను అరికట్టకపోతే ఈ మోసాలు ఎప్పటికీ ఆగవు" అని

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్: కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదన్నారు.

"వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయి. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది" అని బండి సంజయ్ అన్నారు.

## మాడుగుల హల్వా.. టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

మొదటి పేజీ తరువాయి

రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక లోపంపై విచారణ చేపట్టామని తెలిపారు. బోగీలను మళ్లీ అనుసంధానం చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంజిన్ నుంచి విడిపోయాయి. ఇంజిన్ దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇంజన్‌ను ఆపేశారు.

## పరకామణి కేసు.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

రవికుమార్ ఆస్తులు స్వీకరించే సమయంలో తితిదే అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు, సెక్యూరిటీ అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని తెలిపింది.

పరకామణి ఘటనలో సీఐడీ, ఏసీబీ డీజీలు.. నిబంధనల మేరకు నడుచుకునేందుకు న్యాయస్థానం వెసులుబాటు కల్పించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తితిదే, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులను న్యాయస్థానం ఆదేశించింది. ఏవీఎస్వో సతీష్ కుమార్ మరణంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. కేసు తీవ్రత దృష్ట్యా ఛార్జిషీట్ దాఖలు చేసేవరకు దర్యాప్తును పర్యవేక్షిస్తామని న్యాయస్థానం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని చట్టప్రకారం ముందుకెళ్లాలని సీఐడీ, ఏసీబీకి ఉత్తర్వులిచ్చింది. పరకామణిలో తక్షణ సంస్కరణలపై తితిదే సమర్పించిన నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం.. కానుకల లెక్కింపు విధానాన్ని ఆధునికీకరించేందుకు మెరుగైన ఆలోచనలతో ముందుకురావాలని తితిదే ఈవోను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## వైకాపాలా రప్పా రప్పా విధానం మనది కాదు

మొదటి పేజీ తరువాయి



అమరావతి,జనవరి8:వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.

ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసృత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు.

మంత్రులు ప్రజావేదికలో

తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

మొదటి పేజీ తరువాయి

ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తోన్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు మాస్కో చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై 500 శాతం టారిఫ్‌లు వేసే అధికారం యూఎస్‌కు లభిస్తుందన్నారు. ఈ బిల్లుపై త్వరితగతిన ముందుకుసాగుతామని తెలిపారు. యుద్ధం ఆపేందుకు సిద్ధమంటూ పుతిన్ మాటలు చెబుతూనే అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ మండిపడ్డారు.

కొలంబియాపై మారిన ట్రంప్ స్వరం.. గుస్తావోతో భేటీకి సిద్ధమని ప్రకటన

రష్యా చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ చమురు కొనుగోళ్లపై ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే గతేడాది భారత దిగుమతులపై ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి (౧తీబఎజూ ఖతీఅటటం ాఆ ×అఇఖు) చేరాయి. మరోవైపు.. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్- అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

మొదటి పేజీ తరువాయి

కోల్‌కతాలోని ఐ-ప్యాక్ సంస్థపై దాడులు వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుఐ) సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో దాడులు చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ ఇంట్లోకి ప్రవేశించారని.. ఎలక్ట్రానిక్ పరికరాలు, పలు దస్త్రాలను సహా కీలక ఆధారాలను తీసుకెళ్లిపోయారని పేర్కొంది. సీఎం సహా ఆమె సహాయకులు, పోలీసులు వాటిని బలవంతంగా తీసుకెళ్లారని వెల్లడించింది.

బొగ్గు అక్రమ రవాణా ద్వారా ఆదాయం పొందిన వ్యక్తులకు సంబంధించి కోల్‌కతాలో ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ వెల్లడించింది. హవాలా మనీతో ఐప్యాక్‌కు సంబంధం ఉందని, ఇందులో ఓ వ్యక్తికి ఈ సంస్థకు మధ్య రూ.కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని పేర్కొంది. భారీసంఖ్యలో పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి ఐప్యాక్ డైరెక్టర్ నివాసానికి వచ్చారని, అంతకుముందు వరకు సోదాలు శాంతియుతంగా, అధికారికంగా జరిగాయని ఈడీ పేర్కొంది. సాధారణ ప్రక్రియలో భాగంగానే ఈ సోదాలు జరిగాయని, ఏ రాజకీయ పార్టీ, ఏ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని వీటిని చేపట్టలేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్పష్టం చేసింది.

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టిపెట్టాలని సుప్రీం ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. సున్నితమైన ప్రదేశాలలో భద్రతపై ఆందోళన వ్యక్తంచేసిన న్యాయస్థానం.. ఆసుపత్రి వార్డుల్లో, రోగుల చుట్టూ కుక్కలు సంచరించడానికి అనుమతించాలా అని ప్రశ్నించింది. దేశంలో కుక్క కాటు ఘటనలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల భద్రత, ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. విద్యాసంస్థలు, బస్, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు తదితర జనసమ్మర్ద బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆయా సంస్థల ప్రాంగణాల్లోకి అవి చొరబడకుండా కంచెలు నిర్మించాలని తెలిపింది.

## పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్: ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలి" అని చంద్రబాబు అన్నారు.

మనపై నిందలా..?

"సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి" అని సీఎం వివరించారు.

## భారీ స్కామ్.. ప్రభుత్వ ఉద్యోగమంటూ నకిలీ జాయినింగ్ లెటర్లు

దిల్లీ: ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలంటూ మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపి నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠా కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ఆరు రాష్ట్రాల్లోని 15 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. బిహార్, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో గురువారం పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించింది.

ఈ ముఠా ప్రభుత్వ అధికారిక డొమైన్లను పోలిన నకిలీ మెయిల్స్ నుంచి మోసపూరిత ఆఫర్ లెటర్లను అభ్యర్థులకు పంపింది. ఈ స్కామ్‌లో భాగంగా ఆర్పీఎఫ్, రైల్వే టీటీఈ వంటి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారంటూ కొంతమందికి 2, 3 నెలల జీతాలు కూడా చెల్లించింది. దాంతో కొత్త అభ్యర్థులను మభ్యపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. మొదట రైల్వే విభాగంలో ఈ కుంభకోణం బయటపడటంతో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఆ తర్వాత తీగ లాగితే.. దాదాపు 40కి పైగా ప్రభుత్వ విభాగాల పేర్లను ఈ ముఠా దుర్వినియోగం చేసినట్లు తేలింది. వీటిలో ఆదాయపు పన్ను విభాగం, పోస్టాఫీసు..వంటి ప్రభుత్వ విభాగాలు ఉండటం గమనార్హం.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 8, 2026: లక్షట్టిపేట





ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పోస్టుమార్టం గది నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ల్యాబ్, వార్డులు, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఓ. పి. లో నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరిస్తూ సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా అధికంగా వచ్చే జలుబు, జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చల కట్ట సోమేశ్వరాలయం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం, పాల్గొన్న ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన ఈరోజు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా జరిగింది. ప్రజల కట్ట సోమేశ్వరాలయం ప్రధాన అర్చకులు శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఎంతో పురాతన ప్రసిద్ధి చెందిన ప్రజల కట్ట సోమేశ్వర ఆలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వేలాదిమంది భక్తులు దర్శించుకునే ఆలయానికి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు తెలపడంతో హెచ్ఎండియ నిధులు కేటాయించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆలయాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రామలింగం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవి కుమార్, సోమయ్య , కూర వెంకటేష్, మంగ ప్రవీణ్, దర్గాయి హరి ప్రసాద్, దేవరకొండ నరసింహ చారి, గుర్రాల శ్రీనివాస్ పెంట ప్రవీణ్,జంగిటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 8, 2026:






10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హోటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య తో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు.

జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు.

ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి, పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు...

**●ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలను ప్రారంభించిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



డా. ఆరుట్ల కమలాదేవి ఉ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఉన్నత పాఠశాలల బాలబాలికల ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై జెండా ఊపి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరించారు... ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ముద్దుబిడ్డలైన ఆరుట్ల రామచంద్రారెడ్డి ఉ డా. కమలాదేవి దంపతుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ స్మారక క్రీడోత్సవాల ద్వారా బాలబాలికల్లో క్రీడాస్ఫూర్తి, సంఘటిత శక్తి, వ్యూహాత్మక నైపుణ్యాలు పెంపొందిస్తూ విజయాల బాట చూపుతున్న నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ మట్టిలోంచే మాణిక్యాల వంటి ప్రతిభావంతులు వెలిసేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఆరుట్ల దంపతుల ఆశయాల బాటలో ముందుకు సాగుతూ, వారి కలలను సాకారం చేసే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ స్మారక క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు: శ్రీ కొత్త మహదేవ్ రెడ్డి , జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూర్ (యం) కన్వీనర్, ఆరుట్ల స్మారక క్రీడోత్సవాలు. తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ్రు శోభారాణి , మాజీ మంత్రి శ్రీ మోత్కుపల్లి నర్సింహులు , శ్రీ కందుల సత్యనారాయణ ఉ జిల్లా విద్యాశాఖాధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా, శ్రీ పల్లా వెంకటరెడ్డి ఉ మాజీ శాసనసభ్యులు– మునుగోడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ యానాల దామోదర్ రెడ్డి ఉ సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు, ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి , ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో డెవిల్ ట్రీ లపై విమర్శలు

**●తొలగించి ఉపయోగకరమైన మొక్కలు నాటాలని పర్యావరణవేత్తల డిమాండ్**

ఎల్కతుర్తి జనవరి 08 (జనసముద్రం)





ఎల్కతుర్తి మండలం కేంద్రంలో డెవిల్ ట్రీగా పిలవబడే చెట్ల శాస్త్రీయ నామం ఆల్స్టోనియా స్కోలారిస్ వీటిని స్థానికంగా ఏడు ఆకుల చెట్టుగా కూడా పిలుస్తారు. అతి తక్కువ సమయంలోనే విస్తారంగా పెరిగే ఈ చెట్లు నిత్యం పచ్చగా కనిపిస్తాయి. భూమి నుంచి తక్కువ నీటిని మాత్రమే తీసుకుంటాయి. ప్రతి సంవత్సరం అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు మూడు నుంచి నాలుగు దశల్లో ఈ చెట్లు పుష్పిస్తాయి. ఈ సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వీటి నుంచి వెలువడే దట్టమైన వాసన ప్రయాణికులు, స్థానికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ వాసన వల్ల వికారం, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు వస్తున్నాయని పలువురు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద ఈ చెట్లను పెద్ద ఎత్తున నాటారు. మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, నీళ్లు పోయడం, రాలిన ఆకులను కాల్చివేయడం వంటి పనుల్లో కూలీలు, పారిశుధ్య కార్మికుల శ్రమ వినియోగించబడుతోంది. అయితే, ఈ చెట్ల వల్ల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం ఏమీ లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నీడ ఇవ్వకపోవడం, ఆక్సీజన్ ఉత్పత్తి పరిమితంగా ఉండడం, పండ్లు లేదా ఇతర ఉపయోగాలు లేకపోవడం వల్ల ఈ చెట్లు ప్రజావసరాలకు అనుకూలంగా లేవని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. డెవిల్ ట్రీల స్థానంలో నీడనిచ్చే ఆక్సీజన్ అధికంగా విడుదల చేసే పండ్లు ఇచ్చే పర్యా వరణానికి అనుకూలమైన చెట్లను నాటితే ప్రజలకు నిజమైన ఉపయోగం చేకూరుతుందని వారు సూచిస్తున్నారు. ఇది అప్పటి అధికారుల నిర్ణయ లోపమా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అన్నది స్పష్టంగా తెలియకపోయినా, ఈ చెట్లను తొలగించి అవసరమైన మొక్కలు నాటాలని పర్యావరణవేత్తలు, ప్రయాణికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ జవ్వాజి

**●మధిర శ్రీమతి రేణుక చౌదరి MP(RS)గారి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 08,

మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు

1, ఆగర్ల లక్ష్మ దెందుకూరు– 60000/–

జవ్వాజి ఆనందరావు చెక్కు ఇచ్చి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయటం చాలా సంతోషకరమని తెలిపినారు.

ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారికి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేసినారు .

# మధిరలో సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 08,



రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సీఎం కప్ – సెకండ్ ఎడిషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సంబంధించి టార్చ్ ర్యాలీకి మధిరలో ఘన స్వాగతం లభించింది. ఈ టార్చ్ ర్యాలీ ఈరోజు ఉదయం ఎర్రుపాలెం నుంచి ప్రారంభమై మధిర పట్టణం మీదుగా ఖమ్మం వైపు కొనసాగింది. మధిరలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు, పీఈటీలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడ అధికారి టి. సునీల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ గారు, టౌన్ సీఐ రమేష్ గారు, ఎమ్మార్వో రాంబాబు గారు, ఎం.డి.ఓ వెంకటేశ్వర్లు గారు ,మండల విద్యా శాఖ అధికారి వై. ప్రభాకర్ గారు, బెజవాడ రవి గారు , ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా నెంబర్ కే క్రిస్టఫర్ గారు తదితరులు హాజరై ర్యాలీని ముందుకు నడిపించారు. అలాగే మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ కం అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని గారు, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, షటిల్ కోచ్ సునీల్ గారు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పీడీ మరియు పీఈటీ , చైతన్య, వేణు, సునీల్, నరసింహారావు, అపర్ణ గార్లు లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

# పోతిరెడ్డి పేట లో గడ్డి వాము దగ్ధం..

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08



హుజూరాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామములో మంగళవారం రోజున సాయంత్రము దేవుని చెన్నయ్య కు సంబంధించిన గడ్డివాము అగ్ని ప్రమాదానికి గురి అయినట్లు సంబంధిత బాధితుడు తెలియజేసినాడు. ఈ గడ్డివాము విలువ దాదాపు పదివేల రూపాయల వరకు ఉంటుందని, నిరుపేద కుటుంబానికి చెందిన తాను మరల గడ్డి కొనలేని నిస్సహాయ స్థితిలో ఉన్నందున అగ్ని ప్రమాద విపత్తుకు తన గడ్డివాము గురి అయినందున తన దగ్గరనున్న గేదెలు ఆకలికి అలమటించకుండా ప్రభుత్వము తనను ఆదుకొని తన వద్దనున్న మూగజీవాలైన గేదెలను కాపాడుకొనుటకు తగిన ఆర్థిక సహాయము అందించవలనని దీనంగా వేసుకుంటున్నాడు..

జనసముద్రం

శుక్రవారం జనవరి 9, 2026

# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 8, 2026:

సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డా. ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఉ 2005 (ఆర్. టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు.





ఈ సందర్భంగా మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి పి. చంద్రయ్య, మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు ( ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథరిటీ (ఎఫ్.ఎ.ఎ.)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేస్తే జైలు శిక్ష -జిల్లా ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధి నర్సింహులపేట మండలంలోని వ్యవసాయ ప్రాంతంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం కేసు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది.

గంజాయి అక్రమ సాగు అడ్డుకట్ట వేసేందుకు సీసీఎస్ (సీసీస్) మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లా పరిధిలో గంజాయి అక్రమ సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించేందుకు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఈ తనిఖీల్లో భాగంగా డ్రోన్‌ల సహాయంతో వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, ఒంటరి పొలాలు, దూర గ్రామ ప్రాంతాలపై రైతులకు ఇబ్బంది లేకుండా గగనతల పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుంది.

గంజాయి లాంటి మాదకద్రవ్యలపై ఉక్కుపదం మోపుతూ జిల్లా మొత్తం జల్లెడ పట్టే విధంగా తనిఖీలు



నిర్వహిస్తూ, గంజాయి సాగుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించడం, పాత గంజాయి నేరస్తులు, గంజాయి విక్రయించే వ్యక్తులు, అక్రమ రవాణా మార్గాలు, గంజాయి నిల్వ చేసే ప్రాంతాలు, విక్రయ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ సాగు, రవాణా, నిల్వ, విక్రయం, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తూ, ఎవరైనా ఈ అక్రమాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీసీఎస్ బృందాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో రాత్రి పగలు తేడా



లేకుండా పనిచేస్తూ గంజాయి అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ రాజీ పడదని స్పష్టం చేశారు.

గంజాయి సాగు, అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే, భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, ప్రజల సహకారంతోనే గంజాయి రహిత మహబూబాబాద్ జిల్లా సాధ్యమవుతుందని తెలిపారు.

# బాల్య వివాహాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా

జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పోలీసు రెవెన్యూ మరియు సంక్షమ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహబూబాబాద్ జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. " బాల్ వివాహ్ ముక్త్ భారతు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా న్యాయమూర్తి పోలీసు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీసు నిఘా విభాగానికి అన్ని రకాల సమాచారాలు వస్తుంటాయని ఇటువంటి వాటిలో బాల్యవివాహాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాల్య వివాహం గురించి



సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచటంతో పాటు అటువంటి బాల్య వివాహాన్ని ఆపి బాలికకు చదువు చెప్పించడం సహాయ పడాలని సూచించారు. వివాహం జరిగిన తర్వాత సమాచారం వచ్చినట్లయితే సంబంధిత చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలు లేదా ఫోక్సో చట్టానికి సంబంధించి బాధిత బాలికలు పాఠశాలల్లో వివక్షకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆయన ఆదేశించారు. గుర్తుతెలియని వాహనాల వల్ల జరిగే ప్రమాదాలలో బాధితులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో పోలీసు అధికారులు న్యాయ సేవ సంస్థ సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ నామాలపాడు మరియు కొత్తగూడ ప్రాంతాలలో ఉన్న ఇటుక బట్టీలలో తల్లిదండ్రులతో నివసిస్తున్న పిల్లల చదువు మరియు పౌష్టికాహారం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సంక్షమ అధికారిని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, ఎం. ధీరజ్ కుమార్, జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్, జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజశేఖర్, జిల్లా సంక్షమ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి గ్రామ అంగన్వాడి కేంద్రంఉ2 లో అక్షరాభ్యాస కార్యక్రమం

**●చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహణ**

ఎల్కతుర్తి జనవరి 08

(జనసముద్రం)

ఎల్కతుర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంఉ2లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, ఉప సర్పంచ్ గొడిశాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసు నుంచే చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని వారు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఏఎన్ఎం స్వరూపారాణి, ఆశా వర్కర్ రాధిక, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు. ఈ



సందర్భంగాకడారి సంధ్య వారి పాపకు కుంతమల్ల ఝాన్సీ వారి పాపకు సాంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అక్షయ, అయిత కవిత, దుంపేటి అరుణ, ఓల్లాల సావిత్రి, కందుకూరి జ్యోతి, గొడిశాల వజ్ర, గొడిశాల రాజేశ్వరి, పాలకుర్తి రాజేశ్వరి, యాజు బేగం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఎల్ఎంసీ కమిటీ సభ్యులు గొడిశాల గౌతమి, అయిత ప్రమీల, అంగన్వాడి టీచర్




గొడిశాల శోభారాణి, ఆయా టీ సుభద్ర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శస్త్ర పాఠశాల లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లీక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో బోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలను కరస్పాండెంట్ వేణుమాధవ్ ప్రారంభించి ఉట్టిని కొట్టారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంస్కృతి



సాంప్రదాయాలు, కట్టుబాట్లు,పండుగలు గుర్తు ఉండేలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ



ముగ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్నపేట స్కూల్లో సంక్రాంతి సంబరాలు



జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 8)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ఎం .పి .యు.పి.ఎస్ రాజన్నపేట పాఠశాలలో 8-1 -2026 గురువారం రోజున ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి హెచ్ ఎం శ్రీధర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి ఎం మంజుల మరియు వార్డు సభ్యులు ఆశా




కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు ఊడుగుల బాబాయ్ దడెం సుమలత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచ్ ముక్క శంకర్ మౌనిక వార్డ్ నెంబర్లు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ యాదవ సంఘం 2026 క్యాలెండర్ విడుదల

మల్కాజిగిరి:08 జనవరి ,

జన సముద్రం న్యూస్

శ్రీ కృష్ణ యాదవ సంఘం మల్కాజిగిరికి ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను గురువారం ఘనంగా విడుదల చేశారు. కార్యక్రమంలో మండల్ రాధాకృష్ణ యాదవ్, శివకుమార్ యాదవ్, బాలరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గత పది సంవత్సరాలుగా యాదవులందరి సహకారంతో ప్రజలకు మేలు చేసే



సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం కొత్త క్యాలెండర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులు తెలిపారు. సమాజ సేవతో పాటు సంప్రదాయాలను కాపాడే విధంగా సంఘం ముందుకు సాగుతోందని వారు అన్నారు.

# ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరించిన హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కెంసారపు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08

ప్రజా ప్రతిభ క్యాలెండర్ హుజురాబాద్ ఆర్.సి రిపోర్టర్ ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో హుజూరాబాద్ టౌన్ సిఐ టీ.కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పత్రికావిలేకరులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వము ప్రజా శ్రేయస్సు కొరకు పని చేయునట్లుగా చూడవలసిన బాధ్యత విలేకరులపైన ఉందని అదే విధంగా ప్రజలను కూడా ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, సమాజంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ప్రభుత్వానికి నాలుగవ మూల స్తంభమైన పత్రికలు పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వానికి సమాజానికి ఆదర్శంగా ఉంటూ ఉన్నత మైన సేవలను ఎల్లప్పుడూ అందించడంలో ప్రజా ప్రతిభ పత్రిక



కూడా ముందు బాగాన ఉంటూ పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మాజీ సర్పంచ్ రామ్ శంకర్ గౌడ్, పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ కె.నరసింహారెడ్డి, యాదగిరి నాయక్, కన్నెబోయిన తిరుపతి, తాటిపాముల కనుకయ్య, బొంగోని వెంకటయ్య, తాత సమ్మయ్య, కన్నెబోయిన సమ్మయ్య, మాచర్ల నరేష్, తాళ్ల పెల్లి రాజేష్, సందమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామ సర్పంచ్ కోలన్ రవి కళ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోలన్ రవి కల కృష్ణారెడ్డి గురువారం భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామచంద్రపురం సర్పంచ్ కొలను రవికళ కృష్ణారెడ్డి వారితో పాటు వార్డ్ మెంబర్ మద్రిపల్లి లావణ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలతో సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్యే గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ. రామచంద్రాపురం గ్రామపంచాయతీ అభివృద్ధి కిఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి నా ధ్యేయం



ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగాలపల్లి రవికుమార్, మండల అధ్యక్షుడు ఎలిమిటి కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ సిరి పంగా చందు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడమ పెంట ఎల్లయ్య, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూతురు పుట్టిన రోజు కు పలుకల పంపిణీ

వెల్దండ,జనవరి,8(జనసముద్రం న్యూస్)

మండల కేంద్రానికి చెందిన ఆర్య వైశ్య సంఘం నాయకులు,ప్రజాదర్బార్ రిపోర్టర్ బిక్కుమల్ల శ్రీనివాస్ కూతురు రమ్య జన్మదినం సందర్భంగా గురు వారం పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య, చేతుల మీదుగా పలకలను పంపిణీ చేశారు. ఈ కార్య



క్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు సభ్యులు శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు బాల్ రాజు నాయకులు పుల్లయ్య ఎండి రషీద్ తిరు పతి రెడ్డి అంజయ్య భరత్ ,పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాటించాలి

●జిల్లా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 8





మహబూబాబాద్ జిల్లా రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల వాహనాలు,ఆటో డ్రైవర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి రోడ్డు, ఫైర్ భద్రతలపై అవగాహన సమీక్ష సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక వాహన డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, పాటిస్తూ, వాహనాల ఓవర్టేక్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక డ్రైవర్ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని,డ్రైవింగ్ చేసే క్రమంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, టు వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇతర హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్స్ సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. పాఠశాల వాహనాలు క్రమం తప్పకుండా ఫిట్నెస్ ఉండే విధంగా నిత్యం తనిఖీలు చేసుకోవాలన్నారు. వాహనాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎప్పటికీ సిద్ధంగా ఉంచుకోవాలని అనుకోని పరిస్థితులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అగ్ని ప్రమాదాలను నివారించాలని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్థితులలో ఇవ్వరాదని, లైసెన్సు లేకుండా వాహనం నడపకూడదని సూచించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్య లు తీసుకుని పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తుందని ఈ మాసంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఈరోజు డ్రైవర్లకి కంటి పరీక్షలు, బీపీ, షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఫైర్ సేఫ్టీ వైద్యం ఆరోగ్యం రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై హాజరైన డ్రైవర్లకు క్షుణ్ణంగా వివరించారు. సమావేశం అనంతరం కార్యక్రమానికి హాజరైన డ్రైవర్లు, వైద్య సిబ్బందికి ప్రజలకు ఫైర్ సేఫ్టీ పై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి టీ .మోహన్ రావు, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి,సాయి చరణ్, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, వైద్యాధికారులు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సర్మద, డ్రైవర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజ అమ్మిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు







●పిల్లలకు అవగాహన సందర్శనం ఏర్పరిచి దుకాణాలను సోదా చేసిన

●ఇంధన్ పెల్లి ఎఫ్ ఆర్ ఓ లక్ష్మనారాయణ

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 08

సంక్రాంతి పండగ వస్తున్న సందర్భంగా గాలిపటాలు ఎగిరేయాలని అత్యుత్సాహంతో పిల్లలు బలమైన దారాన్ని ఎన్నుకోవడంలో ముందుంటారు అలాంటి వాటిలో చాలా ప్రమాదకరమైది చైనా మాంజ, ప్రభుత్వం నిషేధింపబడిన చైనామాంజను నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజను విక్రయించిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఇంధన్ పెల్లి ఎఫ్ ఆర్ ఓ లక్ష్మనారాయణ హెచ్చరించారు. చైనా మాంజా ను ప్రభుత్వం నిషేధం విధించిందని జన్నారం మండలం లో ఈ ప్రమాదకరమైన మాంజా ను ఎవరైనా అమ్మినా, విక్రయించిన దీంతో ఎవరికైనా ప్రమాదం జరిగినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ దృష్టిలో ఉంచుకుని చైనా మాంజ విక్రయించకుండా మార్కెట్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మార్కెట్లో విక్రయిస్తే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా పిల్లలకు సెలవు రోజులు కాబట్టి చైనా మాంజ పై పిల్లలకు తల్లిదండ్రులు పూర్తి అవగాహన కల్పించేలా చూడాలని అన్నారు. ఈ చైనా మాంజ లో తయారుచేసే వాటిలో బలమైన గ్లూ లేదా రసాయన బైండర్ల సహాయంతో పౌడర్ చేసిన గాజు, లోహ ధూళి లేదా సింథటిక్ అబ్రేసివ్ పదార్థాలు పూత పెట్టిన దారం.చైనీస్ మాంజా వినియోగం వల్ల ఇటీవలి కాలంలో తీవ్రమైన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇది అత్యంత పదునుగా ఉండి, ప్రజలకు మరియు వన్యప్రాణులకు ఆకాశంలో ఎగిరే పక్షులకు తీవ్ర హానిని కలిగిస్తుంది. ఈ చైనీస్ మంజా వినియోగం వల్ల తీవ్ర గాయాలు మరియు ప్రాణ నష్టం సంభవిస్తున్నాయి పక్షులు మరియు వన్యప్రాణులు మరణించడం వంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి ప్రభుత్వ ఆదేశాల మేరకు చైనీస్ మంజా తయారీ, విక్రయం, రవాణా మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడింది. ఈ నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు. అందువల్ల, ప్రజలందరూ సురక్షితమైన పత్తి దారం (సాదా మంజా) మాత్రమే వినియోగించాలని పర్యావరణాన్ని కాపాడాలని పక్షల ప్రాణాలను రక్షించాలని తమ కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవాలని ఇంధన్ పెల్లి ఎఫ్ ఆర్ ఓ లక్ష్మనారాయణ తెలిపారు.

# అయ్యప్ప మహా పాదయాత్ర చేసిన స్వాములకు చింతపల్లిలో ఘన సన్మానం

36 రోజుల కఠిన వ్రత దీక్ష అనంతరం భక్తిశ్రద్ధలతో స్వాగతం

చింతపల్లి జనవరి 08 (జనసముద్రంన్యూస్)





అయ్యప్ప స్వామి మహా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి 36 రోజుల అనంతరం స్వగ్రామానికి తిరిగి వచ్చిన అయ్యప్ప స్వాములకు చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం చింతపల్లి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ అత్యంత వైభవంగా జరిగింది.చింతపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం సమీపంలో అయ్యప్ప స్వాములకు పుష్పాభిషేకం నిర్వహించి, శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య అక్కడి నుంచి శిరిడీ సాయి సన్నిధానం వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్రగా సాగారు. ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వాములకు మద్దతు తెలిపారు.శిరిడీ సాయి సన్నిధానం చేరుకున్న అనంతరం గోశాలలో గోమాతను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి సాయిబాబా ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచాయి.ఈ సందర్భంగా చింతపల్లి శిరిడీ సాయి ట్రస్ట్ చైర్మన్ ధనుంజయ మాట్లాడుతూ, శబరిమల మహా పాదయాత్ర భక్తి, నియమం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అయ్యప్ప స్వాములు కఠిన నియమాలతో దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో యాత్రను పూర్తి చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం మహా పాదయాత్ర చేసిన స్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు భరత్ స్వామి, మహేష్, శివ, రాధాకృష్ణ, శ్రవణ్, ఇబ్రహీంపట్నం మాల్ అయ్యప్ప స్వాములు, చింతపల్లి గురుస్వాములు రాములు, గోవిందు గిరి, అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆర్టిఐ రక్షణ సమితి 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కమిషనర్ దేశాల భూపాల్

జనసముద్రం న్యూస్ జనవరి 08:డిండి :-



భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. హైదరాబాద్ లోని సమాచార హక్కు భవన్ లో గురువారం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన సంవత్సర–2026 క్యాలెండర్ ను ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం–2005 పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం,పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని అన్నారు.ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన వ్యవస్థ సమాచార హక్కు చట్టం–2005 అని ఆర్టీఐ కమిషనర్ అన్నారు.ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనంలా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శి అజీమ్,కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి,ప్రచార కార్యదర్శి ఎండీ జిలానీ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ,

టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి. రాకేష్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 8, 2026:

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి. రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో సి, సిఐఐ, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ ఐ ఆర్), ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18- 33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 7989733351 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# అభివృద్ధి లక్ష్యం

వెల్లంద,జనవరి,08(జనసముద్రం న్యూస్)



గ్రామ అభివృద్ధి తమ ధ్యేయమని గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ అన్నారు గురువారం గ్రామంలోని ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి పర్యటించారు ఈ సందర్భంగా ఈదమ్మ మాందాత ఉత్సవాలలో భాగంగా సవరమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉన్న ముళ్ళ చెట్లను పిచ్చి మొక్కలను తొలగించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు నడిపిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్,వార్డు మెంబర్ పురుగుల లాలయ్య,పురుగుల రమేష్,గొర్రె జంగయ్య,గొదుగు యాదయ్య, సందీప్,తదితరులు పాల్గొన్నారు

## ప్రాజెక్ట్ లో భాగంగా పాల డైరీ ను సందర్శించిన విద్యార్థులు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08



స్థానిక శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీ హుజురాబాద్ బి.కం మొదటి సంవత్సరం సి ఏ విద్యార్థులు వారి ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా ముల్కనూర్ మహిళా కోఆపరేటివ్ పాల డైరీ ని సందర్శించడం జరిగింది. దినిలో భాగంగా వారు పాల సేకరణ,వాటి శుద్ధి, ప్యాకింగ్ , మరియు రవాణా గురించి మరియు వాటికి అయ్యే ఖర్చు,ఆదాయల గురించి తెలుసుకోవడం జరిగింది. ఇటువంటి ఇండస్ట్రియల్ టూర్స్ వాళ్ల విద్యార్థులు తరగతి గది లో చదువుకోవడం తో పాటు ప్రాక్టికల్ గా నేర్చుకోవడం జరుగుతుంది అని కళాశాల కరెస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు ఈ ప్రోగ్రామ్ లో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కొలిపాక రమేష్, సంపత్ పాల్గొన్నారు

## దుప్పట్లు పంపిణీ చేసిన తవక్లపూర్ సర్పంచ్ కృష్ణయ్య

జనసముద్రం న్యూస్ జనవరి 08: డిండి :-



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య గురువారం గ్రామంలోని 25 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ జైపాల్,శ్రీను,చంద్రయ్య,ఇస్తేరమ్మ,సుజాత,గ్రామ పెద్దలు,యువకులు బ్రహ్మయ్య,ప్రేమయ్య,వెంకటేష్, చంటి,రవి,ప్రశాంత్,రాజేష్,శ్యామ్, రమేష్ పాల్గొన్నారు.

# బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం కోసం

వైరా ఆర్టీవో వరప్రసాద్



బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఆర్టీవో వరప్రసాద్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, యు డి సి ఉపేందర్ ,ఆర్టీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా అధ్యక్షులు.... గుడిపాటి నర్సయ్య

జనవరి 8 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి



సూర్యాపేట జిల్లా ఈరోజు గాంధీభవన్లో టి పి సి సి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు సమావేశంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పాల్గొని సూర్యాపేట జిల్లా సమావేశం గురించి డిసిసి కమిటీల బలోపేతంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల శుభాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో... వివిధ శాఖ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు సూర్యాపేట జిల్లాను ముందంజలో ఉంచడం మధ్యేయమని పాడిపాటి నరసయ్య తెలియజేయడం జరిగింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలియజేయడం జరిగింది

# తిమ్మాపురం గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం అందించాలి...

**●ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై ఎమ్మెల్యే కుంభం రాష్ట్ర ముఖ్యమంత్రితో దృష్టికి తీసుకోవాలని వినతి...**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి శాసనసభ్యులు శ్రీ గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై రాష్ట్రకుంభశీ అనిల్ కుమార్ రెడ్డి బి. ఎన్. తిమ్మాపురం గ్రామ సమస్యలపై శీతాకాల సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది.



గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని మన ఉమ్మడి నల్లగొండ జిల్లా సహచర ఎమ్మెల్యేలతో కలిసి గ్రామ సమస్యలపై నూతన గ్రామ అభివృద్ధి పనులపై చర్చించినందుకు గ్రామం తరపున ఈరోజు మన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గారిని భువనగిరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

ఈ కార్యక్రమంలో టిటిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెపు గణేష్. మాజీ సర్పంచ్ రావుల నందు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గంగదేవి బాల్ రాజ్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిన్నా నర్సింహ. బిచ్చల ఎల్లేష్. ముదిరాజ్ సంఘం డైరెక్టర్ జిన్నా అనీల్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకవర్గం నిబద్ధత

చింతపల్లి, జనవరి 8

(జనసముద్రంన్యూస్)

గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, పాలకవర్గంతో సమన్వయం చేసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్తామని చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ తెలిపారు. ప్రజల సహకారంతో చింతపల్లి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం తరపున గ్రామ పంచాయతీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని పేర్కొన్న సర్పంచ్, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగవంతమైన చర్యలు తీసుకుంటామని, అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని



చెప్పారు.ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని 12వ వార్డులో పైప్‌లైన్ లీకేజ్ సమస్యపై సర్పంచ్ స్పందించారు. వార్డు ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకురాగానే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గురువారం పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేయించామని తెలిపారు. ప్రజల దైనందిన అవసరాలకు ఇబ్బంది కలగకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని, ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలుఉపాలకవర్గం మధ్య సమన్వయం ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, 12వ వార్డు సభ్యులు చెట్లపల్లి స్వాతి ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, ముషావర్ తదితరులు పాల్గొన్నారు

# " ఇద్దరు" ఉన్నత స్థాయి ఉద్యోగుల ఆత్మీయ స్నేహబంధం.

పినపాక, జనవరి 8,
జన సముద్రం న్యూస్.

**- ఒకరు డి ఎస్ పి - మరొకరు ఎం పీ ఓ దారులు వేరైనా చెరగాని స్నేహబంధం.**

**- జాతీయ కబడ్డీ క్రీడల పోటీల్లో ఇద్దరి స్నేహితుల ఆత్మీయ క్షణాలు.**

విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్సిటీలో మొదలైన స్నేహరౌ కాలంతో పాటు వృత్తులు మారినా, బాధ్యతలు పెరిగినా, ఆ అనుబంధానికి మాత్రం ఎలాంటి దూరం పడలేదు. ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఇద్దరు స్నేహితులు



సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ క్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిరునవ్వుతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. "కాలం మారినా మన స్నేహం మారలేదు" అని ఒకరు భావోద్వేగంగా అన్నారు. మరో స్నేహితుడు స్పందిస్తూ, "మన ప్రయాణాలు వేర్వేరు అయినా గమ్యం మాత్రం స్నేహమే" అని చెప్పారు.

ఉద్యోగ బాధ్యతల మధ్యనైనా స్నేహానికి సమయం కేటాయించాలన్న సందేశాన్ని ఈ కలయిక ఇచ్చింది. "విజయం మనను పెద్దవాళ్లను చేసింది కానీ, స్నేహమే మనను మనుషుల్ని చేసింది" అంటూ వారు నవ్వుతూ పేర్కొన్నారు.ఈ ఆత్మీయ భేటీ చూసిన వారు, "ఇలాంటి స్నేహాలు అరుదూ ఇవే జీవితానికి నిజమైన సంపద" అంటూ అభినందించారు. నిజమైన స్నేహం పదవులు, హోదాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఈ కలయిక, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.వారిలో ఒకరు మణుగూరు డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డి కాగా మరొకరు పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తమ బాధ్యతలను ప్రస్తుతం వారి స్థానాల్లో నిర్వహిస్తున్నారు. ఈ అపురూప దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు కూడా వీరి స్నేహం ఇలాగే కలకాలం కొనసాగాలని కోరుకున్నారు.

# హత్య కేసులో నేరస్తునికి జీవిత ఖైదు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా

బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో నమోదైన హత్య కేసులో నేరస్తునికి గౌరవనీయ న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది.

వివరాల్లోకి వెళితే, తేదీ 15-02-2021 నాడు జంజిరాల వెంకటమ్మ ఫిర్యాదు మేరకు ఆమె కుమార్తె కొండబత్తుల సరిత (వయస్సు 20 సంవత్సరాలు) ను ఆమె భర్త కొండబత్తుల నరేష్ మద్యం మత్తులో అనుమానంతో నిత్యం వేధిస్తూ, శారీరకంగా హింసించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా బాధితురాలిపై దాడులు చేసిన కారణంగా ఆమెను పిల్లలతో కలిసి మాతృగృహానికి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అనంతరం తేదీ 14-02-2021 నాడు నేరస్తుడు జయ్యారం గ్రామానికి వచ్చి, 15-02-2021 ఉదయం సరితను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికి, తన ద్విచక్ర వాహనంపై సరితను మరియు ఆమె చిన్న కుమార్తెను తీసుకొని బయలుదేరాడు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లకుండా బయ్యారం మండలం నామాలపాడు గ్రామ శివారులోకి తీసుకెళ్లి, అక్కడ సరితను కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది.

ఈ ఘటనపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాథమిక దర్యాప్తు చేపట్టి, అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు నిర్వహించారు. ఘటనకు సంబంధించిన అన్ని సాక్ష్యధారాలను సేకరించి, నేరస్తుడిపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగింది.

ఈ కేసును విచారించిన గౌరవనీయ న్యాయస్థానం సమర్పించిన సాక్ష్యలను పరిశీలించి, నేరం రుజువైన నేపథ్యంలో నేరస్తునికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, నేరస్తునికి శిక్ష పడేలా చేసిన బయ్యారం పోలీస్ అధికారులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ అభినందించారు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాద్రి శ్రీరామునిసేవలో తరిస్తున్న శాంతాబయో టెక్ ఛైర్మన్ శ్రీ వరప్రసాద్ రెడ్డిగారినిసత్కరించిన భక్తరామదాసువారసు లు.

జన సముద్రం న్యూస్ జనవరి 7 బ్యూరో చీఫ్.

ప్రముఖ వ్యాపారవేత్త శాంతా బయోటెక్ చైర్మన్ శ్రీ వరప్రసాద్ రెడ్డి గారు వ్యాపారంతో పాటు నిరంతరం దైవ, ధర్మ కార్యక్రమాలలో పాల్గొంటూ,ఆధ్యాత్మిక సంబంధమైన కార్యాలకు కూడా సహాయం చేస్తున్న శాంతా బయోటెక్ చైర్మన్ లాంటి వారిని అభినందించక తప్పదు. నిరంతరం శ్రీరామ సేవలో పాల్గొంటూ భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా తమ నివాసంలో జరిపిస్తున్న శ్రీ వరప్రసాద్ రెడ్డి గారిని భక్త రామదాసు 11వ తరం వారసులు శ్రీ కంచర్ల.వెంకటరమణ గారు శాంతా బయోటెక్ చైర్మన్ దంపతులను గురువారం వారి నివాసంలో



కలసి, శ్రీరామసేవలో తరిస్తూ, ఆధ్యాత్మిక వేత్తలను, కవి పండితులను సత్కరిస్తున్నందుకు రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముత్యాల తలంబ్రాలు, స్వామివారి



పూజా అక్ష0తలు శాంతా బయోటెక్ అధినేతకు సమర్పించి శాలువాతో సత్కరించారు. భద్రాచల క్షత్ర మహత్య పుస్తకాన్ని రెడ్డి గారికి అందజేసి భద్రాచల క్షత్ర విశేషాలను తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత కు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ శాసనసభ్యులు శ్రీ తాటి.





జన సముద్రం న్యూస్ జనవరి7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

దివ్య క్షత్రం భద్రాద్రి కి అతి సమీపంలో ఉన్న సారపాక పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ యడమకంటి రోశిరెడ్డి గారి అపరకర్మలో పాల్గొ న్నమాజీ ఎమ్మెల్యే శ్రీ తాటి,రోషి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అందరికీ ఉపయోగపడే శ్రీ రోషి రెడ్డి ఆత్మకు శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బూర్గంపాడు,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ ట్రైకార్ చైర్మన్ శ్రీ తాటితోపాటు, కోటి రెడ్డి, కృష్ణారెడ్డి, బీజ్జం. వెంకటేశ్వర రెడ్డి,బాలి శ్రీ హరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి రెండు నియోజకవర్గాలకు సెంట్రలైజ్డ్ కిచెన్‌లు: సీఎం రేవంత్

హైదరాబాద్: ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేకే, సుదర్శన్‌రెడ్డి, వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లపై చర్చ జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించాలని సీఎం ఆదేశించారు. సోలార్ కిచెన్లు ఏర్పాటు చేసే అంశాన్నిచ పరిశీలించాలరని రేవంత్ సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం వేగంగా జరగాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపుల్లో యంగ్ ఇండియా స్కూళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

రేవంత్‌ను కలిసిన హిమాచల్ విద్యాశాఖ మంత్రి

సచివాలయంలో సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కమార్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తోన్న



సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వివరాలను రోహిత్ కుమార్‌తో రేవంత్ పంచుకున్నారు. జాతీయ విద్యా విధానం తరహాలో త్వరలో తెలంగాణ విద్యా విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ వివరించారు.

# తిరుమలలో రథసప్తమి వేడుకలు.. 3 రోజుల పాటు ఎస్ఎస్‌డీ టోకెన్లు రద్దు

తిరుమల: తిరుమలలో ఈనెల 25న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో రథసప్తమి ఏర్పాట్లపై ఆయన సమీక్షంచారు. రథసప్తమికి భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో 24 నుంచి 26 వరకు స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీ రద్దు చేస్తున్నట్లు వెంకయ్య చౌదరి తెలిపారు.

ప్రొటోకాల్ దర్శనాలు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని చెప్పారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఆర్ఐలు, చిన్నారుల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను సైతం రద్దు



చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శనాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేశారని, అధికారులందరూ అదే స్ఫూర్తితో రథసప్తమి వేడుకలను అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

# జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగల ఆందోళన.. అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత

హైదరాబాద్: అశోక్‌నగర్‌లోని సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలంటూ నిరుద్యోగులు రోడ్డెక్కారు. కేంద్ర గ్రంథలయం నుంచి అశోక్‌నగర్ చౌరస్తాకు ర్యాలీగా వచ్చిన నిరుద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అభ్యర్థులను చెదరగొట్టిన పోలీసులు.. కొందరిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అశోక్‌నగర్‌లో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించింది.

# మదర్ డెయిరీ నూతన ఛైర్మన్‌గా ప్రభాకర్‌రెడ్డి

హైదరాబాద్: నార్ముల్ మదర్ డెయిరీ నూతన ఛైర్మన్‌గా మందడి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ- రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్ముల్ మదర్ డెయిరీకి ఇప్పటి వరకు చైర్మన్‌గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పాడి రైతుల పెండింగ్ బిల్లులు అందజేసేందుకు ఓ డైరెక్టర్ ముందుకు రావడంతో.. పాడి రైతుల సంక్షమం కోసం తన పదవిని త్యాగం చేస్తూ రాజీనామా చేసినట్టు మధుసుదన్ రెడ్డి పేర్కొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సత్సంకల్పసిద్ధి



**గన్నవరం జనవరి 8 జనసముద్రం ప్రతినిధి సురేష్:**
గన్నవరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంట పిఎసిఎస్ చైర్మన్ మాదాల శ్రీనివాసరావు - భార్గవి దంపతుల ఆధ్వర్యంలో, అర్చకులు కార్తీక్ శర్మ పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణపతి శాంతి మరియు రుద్రాభిషేక హోమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయని, భక్తిభావం వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాంతిభద్రతలతో జీవించేలా భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు టిడిపి నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొలెరో ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 8:-**
అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో సీటీఎం కు చెందిన వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర ఘటన పై పోలీసుల కథనం.. సిటిఎంకు చెందిన రెడ్డప్ప(50), సాయంత్రం బైకులో మదనపల్లె కు వస్తుండగా, అమ్మచెరువు మిట్ట టైల్స్ మార్ట్ వద్ద బోలేరో ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## పెద్దతిప్పసముద్రం పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి...ఎస్ మహేంద్ర




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 8:-**
ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం పోలీస్ స్టేషన్ ను గురువారం మదనపల్లె డిఎస్పి ఎస్ మహేంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆయన పెద్దతిప్పసముద్రం పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచి, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో జూదాలు, కోడి పందాలు,పై ఉక్కు పాదం మోపాలన్నారు.
మహిళా సంరక్షణ, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత యాప్ లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మారుముల గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు స్థానిక మహిళా పోలీసుల సహకారంతో అరికట్టడానికి కృషి చేయాలన్నారు. డీఎస్పీ వెంట ఎస్సై పరమేష్ నాయక్ మరియు సిబ్బంది ఉన్నారు.

## క్యాన్సర్ బాధిత వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ
## కాంపౌండర్‌నర్సుల అసోసియేషన్, ప్రజా సంఘాల నాయకుల సేవాభావం



**చిలకలూరిపేట ,జన సముద్రం,చిలకలూరిపేట / నాదెండ్ల మండలం:**
నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన ఖాశింబి అనే వృద్ధ మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నివాస గృహం లేక, మందులు కొనుగోలు చేసుకునే స్తోమత లేక, కుటుంబ సభ్యుల నిర్లక్ష్యంతో అనేక కష్టాలు అనుభవిస్తున్న ఆమె పరిస్థితి తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో పలువురు ముందుకు వచ్చారు.ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, తన మిత్ర బృందంతో కలిసి బాధితురాలి నివాసానికి వెళ్లి రూ.5,000 నగదు సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.
ఈ సమాచారం మిత్రుడు వాసు ద్వారా అందిందని తెలిపారు.
ఈ సందర్భంగా కొండ్రముట్ల నాగేశ్వరరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ, ఉద్దానం కిడ్నీ బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం మాదిరిగానే క్యాన్సర్ బాధితులకు కూడా పెన్షన్ అందిస్తే కనీసం మందుల ఖర్చులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే స్వచ్ఛంద సేవా

## మర్యాదపూర్వకంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ని కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు మామిళ్ళ ఈశ్వరయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 8:**
కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకుడు..టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావును విజయవాడలో గురువారం ఒంటిమిట్ట మండల సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని సమస్యలపై మండల అభివృద్ధిపై రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వివరించడం జరిగింది. అక్కడే ఉన్న డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని కలిసి రైతులకు మండలంలో విరివిగా రుణాలు అందించాలని విన్నవించారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.



**దాతలకు బాండును అందజేస్తున్న ఈవో మరియు ఏఈఓ.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 8 :**
ద్వారకాతిరుమల. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి గురువారం జగిత్యాల్ వాస్తవ్యులు శాప శ్రీదేవి కుటుంబ సభ్యులు రూ. 1,00,001/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి మరియు ఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## భారీగా శ్రీ వారి ఆదాయంరూ.2.09 కోట్లు



**హుండీలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 8**
ద్వారకాతిరుమల. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు.
గడిచిన 17 రోజులకు రూ. 2,09,40,260/- బంగారం 0.79 గ్రాములు, వెండి3.552కిలోలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.500 ( 5 నోట్లు) , రూ.1000 (1 నోటు), రూ.2000 (1 నోటు) నోట్లతో పాటు 14 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి భద్రాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు,సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములపై దోపిడీకి కళ్లెం అక్రమార్కులను గడప దాటనివ్వం
## తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ జగన్మోహన్ రాజు

- ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలి తాసిల్దార్‌దామోదర్ రెడ్డి
- రాచపల్లిలో 72 పాస్ బుక్కుల పంపిణీ
- పేదల భూములు పేదలకే చెందేలా చూస్తాం బొబ్బిలి రాయుడు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జనవరి 8 :**
పేదల భూములు పేదలకే చెందాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతోందని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు. రాచపల్లి సచివాలయంలో నారాయణరాజుపేట గ్రామానికి సంబంధించిన 72 పట్టాదార్ పాస్బుక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించగా, ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ.. "ప్రభుత్వం పేదలకుఇచ్చిన భూములను కొందరు అక్రమార్కులు, మధ్యవర్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం లాక్కుంటున్నారు.
అమాయక పేదలను మభ్యపెట్టి పదివేల రూపాయలకే భూములు కొనుగోలు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇది క్షమించరాని నేరం. పేదలకు కేటాయించిన భూములను కొనడం చట్టరీత్యా నేరం" అని తీవ్రంగా మండిపడ్డారు.
భూములుఅమ్ముకున్నపేదలకుతిరిగిన్యాయం"మోస పోయి భూములు అమ్ముకున్న పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారు తిరిగి తమ భూములను పొందాలంటే అండగా నిలుస్తాం. అందుకు అవసరమైన మొత్తం చెల్లించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. పేదల ఆస్తిపై అక్రమార్కుల పెత్తనం కొనసాగనివ్వం" అని జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు.టీడీపీ హయాంలో అభివృద్ధి వైసీపీ హయాంలో అక్రమాలకు రోడ్లుటీడీపీ ప్రభుత్వ హయాంలో రాజగుడిపల్లి గ్రామ పంచాయతీలో కోటి 20 లక్షల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేసిన ఆయన.."అప్పుడు వేసిన రోడ్లు, ఇతర మౌలిక వసతులు ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయి. కానీ వైసీపీ పాలనలో వేసిన రోడ్లు భూ అక్రమదారులకు, ఎంపీ లార్డ్స్‌కు వెళ్లే దారులుగా మారాయి. ఇది ప్రజాధనానికి జరిగిన ఘోర దోపిడీ" అని విమర్శించారు.
అక్రమార్కులకు అండగా నిలవొద్దు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. అక్రమంగా భూములు కబ్జా చేసిన వారి పక్షాన ఎవ్వరూ నిలవొద్దు. చట్టం తన పని తాను చేస్తుందని ప్రజలకు సూచించారు.ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలి తాసిల్దార్‌మండల తాసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ..మీ భూమిమీ హక్కు, పట్టాదార్ పాస్బుక్కుల పంపిణీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు.
భూములకు సంబంధించి సమస్యలు ఉన్న రైతులు, పేదలునేరుగారెవెన్యూఅధికారులను సంప్రదించాలని సూచించారు.
పేదల భూములు పేదలకే చెందేలా చూస్తాం బొబ్బిలి రాయుడుతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ.. "పేదలకు కేటాయించిన భూములు తిరిగి పేదల చేతుల్లోకే ఉండేలా చర్యలు తీసుకుంటాం. అక్రమంగా భూములు దోచుకున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు తెలుగుదేశం పార్టీ మీ వెంట ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,వెంకటసుబ్బయ్య, ఈశ్వరయ్య, సురేష్, రాజశేఖర్ యాదవ్, చౌదయ్య, మల్లికార్జున, బాబయ్య, సిద్దయ్య, రాజా, పెంచలయ్య, రామచంద్రయ్య, ప్రసాద్,ఆర్ఐ భాస్కర్ రెడ్డి, వీఆర్ఓ నికిత, సర్వేయర్, సచివాలయ సిబ్బంది అయ్యా, చంద్రశేఖర్‌రాజు,శ్రీనివాస రాజు, వెంకటసుబ్బరాజు, రమణ, ఫిష్ చెన్నయ్య, శ్రీపతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి మరియు భూ యజమాని వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు
## దేవలపల్లి గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (కలకడ) జనవరి 08:**
పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని మరియు భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.
గురువారం ఉదయం కలకడ మండలం దేవలపల్లి గ్రామంలోనిగ్రామ సచివాలయంలో నిర్వహించబడిన పట్టాదారు పారసీ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో... రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంచేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు.
ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడాజరగకుండారిసర్వేనిర్వహించడంజరుగుతుంద న్నారు.అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలు గుతామన్నారు.
రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్.. పలువురు లబ్ధిదారులతో... పట్టాదారు పాసుపుస్తకం లో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా లేక ఏమైనా తప్పులు ఉన్నాయా, ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను అడగగా సరైన వివరాలను చేర్చి ఉన్నారని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు.
పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలనిమండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ మహేశ్వరి మాట్లాడుతూ... నూతన పట్టాదారు పాసు పుస్తకాలను లబ్ధిదారు కానీ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి పాత పుస్తకాన్ని ఇచ్చి నూతన పట్టాదారు పాసు పుస్తకాన్ని తీసుకోవచ్చని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు కూలంకషంగా వివరించారు. ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మరియు ఇతర వివరాల్లో తప్పులుంటే వెంటనే అర్జి పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## సీఐ నఫీజ్ భాష ఆధ్వర్యంలో జమ్మలమడక గ్రామంలో తనిఖీలు



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 08:**
మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురజాల డి.ఎస్.పి ఆదేశాల సూచన మేరకు గురువారం నాడు పట్టణ సిఐ మరియు గ్రామీణ సిఐ నఫీజ్ భాష ఆధ్వర్యంలో జమ్మల మడక గ్రామంలో పోలీసులు విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఫ్యాక్షన్ గొడవలు ఉండకూడదు అన్న ఉద్దేశంతో తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో నాటు సారా, గంజాయి వంటి వాటికి అవకాశం లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి సరైన పత్రాలు లేకుండా ఉన్న వాహనాలు 41, గొడ్డళ్లు 13, ఇనుప రాడ్లు 6, కొడవళ్ళు 8 వంటి వాటిని స్వాధీనపరుచుకున్నారు. కార్యక్రమంలో సుమారు 10 మంది సిఐ మరియు ఎస్సై స్థాయి అధికారులు పాల్గొన్నారు. మాచర్ల పట్టణ సిఐ మరియు వెల్దుర్తి ఎస్సై, విజయపురి సౌత్ ఎస్సై అశోక్, గ్రామీణ ఎస్సై సంధ్యారాణి తదితరులతో పాటు 50 మంది కానిస్టేబుల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడెంగ్రామానికి చెందిన జరబల దేశావతు బాలు కు సంబంధించిన (200)లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం





**జనసముద్రం న్యూస్ , జనవరి 08**
**చింతలపూడి ప్రతినిధి ఏలూరు :**
. కె.వి.యన్.ప్రభు కుమార్ , డీపీవు ఏలూరు జిల్లా ఆవులయ్య గారు ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలం పంతంగలగూడెం , ఎర్రగుంటపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా దేశావతు శ్రీనివాస రావు కు సంబంధించిన (50) లీటర్లు బెల్లపు ఊట ను ధ్వంసం చేసి (10) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని హీరో హోండా మోటార్ సైకిల్ సారాను రవాణా చేయుచుండగా వాహనమును అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు , కటారి కోటేశ్వర రావు అని వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే టి.నర్సాపురం మండలంలోస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి సంయుక్తంగా ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా
ఈ రోజు కృష్ణాపురం గ్రామానికి చెందిన జరబల చిన్న కేశవరావు కు సంబంధించిన (100)లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి అతను పై కేసు నమోదు చేయడమైనదీ!అలాగే చింతలపూడి మండలం లో అధికారులు మరియు సిబ్బంది. కలిసి సంయుక్తంగా ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా ఈ రోజు నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన జరబల దేశావతు బాలు కు సంబంధించిన (200)లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి అతను పై పరారీ కేసు నమోదు చేయడమైనది!ప్రదేశ్ ప్రభుత్వం నవోదయం 2.0" మార్పు" కార్యక్రమము లో భాగంగా ఈ రోజు చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారా వ్యాపారము మానివేసిన వారి మహిళకు ప్రోత్సాహకరంగా శ్రీ. జి.పాండురంగా రావు , అసిస్టెంట్‌ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఏలూరు ఏలూరు జిల్లా వారు స్వచ్ఛందముగా ఆయన స్వయంగా (1) ఒక కొత్త కుట్టు మెషీన్ ను మరియు (25) బియ్యం బస్తా ను వారికి అందించినారు! ఈ క్రమంలో పాండురంగా రావు ఆ మహిళ ను ఆయన అభినందించగా , ఆ మహిళ కూడా చాలా సంతోషం వ్యక్తం చేసినారు!
ఈ దాడులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏలూరు ఇస్టఫ్ .జి.పాండు రంగా రావు, ఏస్, ఎన్ఫోర్స్మెంట్ ,ఏలూరు శ్రీ.సి హెచ్.అజయ్ కుమార్ సింగ్,ఇస్టఫ్‌సి.ఐ.ఆర్.సత్యవతి,భీమడోలుఎస్.ఐ. రామస్వామి, పి.శివధర్ , చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్ ఐ జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.


## మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు.



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 8;**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో జరిగే బెల్లంకొండ హరిబాబు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వర్గీయ వంగవీటి మోహనరంగా నూతన విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ తో కలిసి పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం



పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీవారు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 8 :**

ద్వారకాతిరుమల.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు గురువారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతోపాటుగోదాదేవిఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.

అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.



## రేపు ఎమ్మెల్యేల క్రికెట్ టోర్నమెంట్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 8:**

ద్వారకాతిరుమల. గోపాలపురం మండలం వేళ్ల చింతలగూడెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శనివారం ఉదయం 8 గంటలకు జరగబోయే ఎమ్మెల్యేల క్రికెట్ టోర్నమెంట్ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరియు ఆర్ &ఎం ఫౌండేషన్ గంటా మధు కృష్ణ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కెప్టెన్ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు టీమ్, కెప్టెన్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రి రూరల్ టీమ్ ,కెప్టెన్ బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం టీమ్, కెప్టెన్ చింతమనేని ప్రభాకర్ దెందులూరు టీమ్, కెప్టెన్ నల్లమిల్లి రామకృష్ణ అనపర్తి టీమ్, కెప్టెన్ బడేటి రాధా కృష్ణయ్య ఏలూరు టీమ్, కెప్టెన్ బత్తుల బలరామకృష్ణ రాజానగరం టీమ్, కెప్టెన్ పత్సమట్ల ధర్మరాజు ఉంగుటూరు టీమ్,కెప్టెన్ ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమండ్రి సిటీ టీమ్, కెప్టెన్ సొంగ రోషన్ కుమార్ చింతలపూడి టీమ్, కెప్టెన్ చిర్రి బాలరాజు పోలవరం టీమ్, కెప్టెన్ గంటా మధు కృష్ణ గోపాలపురం టీమ్ పాల్గొంటున్నారు .ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు.

## అన్నమయ్య జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు..!

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 8:**

అన్నమయ్య జిల్లా మదనపల్లె కోర్టు లో బాంబు పెట్టినట్లు సమాచారం గురువారం అందడంతో కోర్టు ఆవరణను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ సూచనలమేరకు సీఐ లు రవి నాయక్, కళా వెంకటరమణ, ఎస్ఐ లు సిబ్బందితో వచ్చి, లాయర్లను బయటకు పంపించారు. కోర్టు ఆవరణలో పోలీసులు, బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు.




హై అలెర్ట్ ను ప్రకటించడంతో ఉద్రిక్త వతావరణం నెలకుంది.

## శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ వార్ల సంక్రాంతి జాతర మహోత్సవాలకు ఆహ్వానం



**గన్నవరం జనవరి 8 జనసముద్రం ప్రతినిధి సురేష్:**

విజయవాడ రూరల్ మండల పరిధిలోని రామవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ వార్ల సంక్రాంతి జాతర మహోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. జాతరను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.

ఈ నేపథ్యంలో గురువారం ఆలయ ఈవోపి.ప్రియాంక, చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు నేతృత్వంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులను మర్యాదపూర్వకంగా కలసి జాతర మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ** శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రామవరప్పాడు టీడీపీ ఆద్యక్షులు నబిగాని కొండా, ధర్మకర్తల మండలి సభ్యులు లక్కంరాజు మల్లికార్జునరాజు, పోతన వెంకట దుర్గానాగేశ్వరరావు, కాకాని శివరామ్, గడ్డం ఏడుకొండలు, అడ్డగిరి రజని, వేమినేని కనకదుర్గ, ఇనమాల పార్వతి, మొదిలి సంధ్య టీడీపీ నాయకులు అద్దేపల్లి సాంబ శివ నాగరాజు (సాంబు), కొంగన రవి, కళ్లేపల్లిసాయి తదితరులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబల్లి గంగులమ్మ మృతదేహానికి నివాళులర్పించిన యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 8:**

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లికికి చెందిన టిడిపి కార్యకర్త వీరబల్లి వెంకటరమణ తల్లి వీరబల్లి గంగులమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించిన లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసినాడునివాళులర్పించిన వారిలో లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, సోడి వెంకటేశ్వర్లు యాదవ్, ఆదిమూలం గంగయ్య, వేణు, రిజ్వాన్, చింతకుంటపల్లి బాబు, కిరణ్,టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఫ్యాక్షన్ వద్దు.. అభివృద్దే ముద్దు.. గ్రామాభివృద్ధికి తోడ్పడండి : రూరల్ సిఐ నఫీజ్ భాషా

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 8;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో రాజకీయ నాయకులతో, గ్రామస్తులతో మాచర్ల రూరల్ సిఐ నఫీజ్ భాషా, వెల్దుర్తి ఎస్ఐ సత్యనారాయణ, తహసిల్దార్ రాజశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

ఈ సభలో పార్టీ నాయకులు, గ్రామస్తులను ఉద్దేశించి సిఐ నఫీజ్ భాషా మాట్లాడుతూ..

ఫ్యాక్షన్ వీడండి, గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పడండి అన్నారు.

గ్రామంలో అందరూ ఐకమత్యంతో ఉండాలని, ఫ్యాక్షన్ వీడి.. గ్రామాభివృద్ధికి అందరూ తోడ్పడాలని రెవెన్యూశాఖ,పోలీస్‌శాఖ తరుపున హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్తులకు సూచనలు చేశారు.

ఫ్యాక్షన్ వల్ల కుటుంబాలు నష్టపోయి, మీ పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని గ్రామస్తులకు తెలిపారు. మీ పిల్లలను విద్యావంతులను చేస్తే విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.

ఈగ్రామసభలో పోలీస్ సిబ్బంది, పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి వేడుకలు -పెద్దవుటపల్లి







**గన్నవరం జనవరి 8 జనసముద్రం ప్రతినిధి సురేష్ :**

నవదిన ప్రార్ధనలు ఐదవ రోజు ఐదవ రోజు నవదిన ప్రార్థనలో రెవ. ఫాదర్ బి.రాజు ఎం ఎఫ్ ప్రావిన్సియల్(విశ్వాస సభ, ఏలూరు) దివ్యబలిపూజ సమర్పించారు.

ఆయన సందేశంలో "క్రైస్తవ కుటుంబ జీవితం" గురించి మాట్లాడారు. కుటుంబాలు చెల్లాచెదురు అవుతున్న నేటి పరిస్థితుల్లో కుటుంబ జీవితం ఎంతో విలువైనదని మంచి కుటుంబాలే మంచి సమాజానికి నాంది అని తెలిపారు. సమస్యలు ప్రతి కుటుంబం లోఉంటాయనికుటుంబ సభ్యులందరూ ఐకమత్యంతో వాటిని అధిగమించి ఒకటిగా జీవించాలని, నేటి కుటుంబాలలో నైతిక విలువలు ఎంతో అవసరమని గుర్తు చేశారు.

బైబిల్ లో మనకి ఎన్నో ఆదర్శ కుటుంబాలు ఉన్నాయని ముఖ్యముగా తిరు కుటుంబమును ఆధర్శముగా తీసుకొని జీవించాలని గుర్తుచేశారు.

బ్రదర్ జోసఫ్ తంబి చిన్ననాటినుండే సరైన కుటుంబంలేకచాలా బాధలు పడ్డారని, అయినప్పటికీ శ్రీ సభ అనే కుటుంబం నిర్మించడం లో కీలక పాత్ర పోషించారని, ఎక్కడికి వెళ్ళినా కుల, మత, ప్రాంతీయబేధాలులేకుండా వారినే తన కుటుంబంగా భావించే వారు. ఇప్పుడు ప్రతి కుటుంబం కూడా తంబి ని వారి కుటుంబంలో వ్యక్తిగా భావిస్తున్నారని, అందరితో సఖ్యతగా జీవించారని, ఆయన ద్వారా మనం ఎన్నో అద్భుతాలు పొందుకుంటున్నామని తెలియచేశారు.గురువారం ప్రత్యేకం గా నవదిన ప్రార్ధనలో కుటుంబముల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

నేటి నవదిన ప్రార్ధన కొనియాడిన వేలాంగిణి నగర్, సెయింట్ ఆన్స్ సిస్టర్స్, పెదవుటపల్లి వారి కోసం ప్రార్ధించారు.పూజానంతరం తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు మరియు సహాయక గురువులు కలిసి ఫాదర్ బి. రాజు ని సన్మానించారు.

## భారత గడ్డపై సిపిఐకి 100 సంవత్సరాలు పూర్తి..

**- ఈనెల 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ...**
**- 40 దేశాల నుంచి ప్రతినిదులు హాజరు..**
**- కమ్యూనిస్టులు వామపక్ష మేధావులు ప్రజాతంత్ర వాదులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో హాజరు కావాలి.**
**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు.**




**దామరచర్ల మండలం.జనవరి 08.(జనసముద్రం న్యూస్):**

భారత కమ్యూనిస్టు పార్టీ పేదల చెమట నుండి కార్మికుల రక్తపు చుక్కల నుండి కాన్పూర్ లో నలుగురు వ్యక్తులతో ప్రారంభమై నేడు 100 సంవత్సరాల పూర్తి చేసుకుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు,

అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల వాల్ పోస్టర్ ను మండల కేంద్రంలో సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై అవిష్కరణ చేశారు,ఇట్టి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి 18న 2026 ఖమ్మంలో లక్షలాదిమందితో సిపిఐ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఇట్టి సభకు 40 ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు,

భారీ ప్రదర్శన బహిరంగ సభ వేలాది మందితో జన సేవాదళ్ కవాతులు ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు,యూపీఏ ప్రభుత్వంలో సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషి చేసిందనీ అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షల పైగా కుటుంబాలు కోటి ఎకరాలు భూమిపై హక్కు పొందెందుకు సిపిఐ పార్టీ ఎంతగానో పోరాడిందని బిజెపి ప్రభుత్వం 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బూటకపు మాటలు చెప్పి గద్దెనెక్కారని ఆరోపించారు,ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చి బిజెపి వాటిని అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారానికి నిలబెట్టుకుంటూ వస్తుందని గత 6 దశాబ్దాలుగా ప్రజలు కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలను సైతం ప్రైవేటుకు కట్టబెట్టారని ఆరోపించారు,దేశ సంపదను బడా బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఆదాని,అంబానీ గ్రూపులకు దోచిపెడుతున్నారనిసంపన్నులుమరింతసంపన్నులుగా అవుతుంటేపేదలుమరింత పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారనీ వీటి రద్దు కొరకు సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యత గురించి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని ఖమ్మంలో జరిగే ఈ భారీ బహిరంగసభకుఅన్నివర్గాల ప్రజలు శ్రేయోభిలాషులు రైతులు వ్యాపారులు ఉద్యోగులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్,సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావతు లింగ నాయక్,సీనియర్ నేతలు జమ్ముల కోటయ్య,గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి, భాగం శేషయ్య,పేరుపొంగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరేవులలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ లో తాసిల్దార్ క్రాంతి కుమర్, సర్పంచ్, టిడిపి నాయకులు

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8:**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను తొలగిస్తూ ప్రభుత్వం నూతన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని తాశిల్ధర్ క్రాంతి కుమర్, పేర్కొన్నారు.

గురువారం మండలం లోని మద్దిరేవుల గ్రామ సచివాలయం నందు మండల తాసిల్దార్ క్రాంతి కుమర్సర్పంచ్తుమ్మల చంద్రమ్మ, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, కావాలి ఆంజనేయులు కలసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రీ - సర్వే పేరుతో జరిగిన గందరగోళానికి స్వస్తి పలుకుతూ,రైతులకు భరోసా నిచ్చేలా ప్రస్తుతం పంపిణీ చేస్తున్న నూతన పాస్ పుస్తకాలను అధునాతన సాంకేతికతతో రూపొందించిన దన్నారు. ఇందులోభూమివిస్తీర్ణంతోపాటు,భూమికిసంబంధించి న మ్యాప్,భద్రత కోసం క్యూ-ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని వారు తెలియజేశారూ







. గ్రామంలో 1086 ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పుస్తకాలు ప్రభుత్వం ముద్రించినదని అన్నారు.

రైతులకు ఇప్పటివరకు 500 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు.మిగతా పాస్ పుస్తకాలు ఒకటి రెండురోజులలో పంపిణీ చేస్తామని తాసిల్దార్ క్రాంతి కుమార్ తెలిపారు.

అదేవిధంగా భూ సమస్యలు పరిష్కారమై,పక్కాగా ఉన్న పాస్ పుస్తకాలు చేతికి అందడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రైతుకు భూమిపై పూర్తి హక్కుకల్పించడమే కాకుండా,ఏటువంటి వివాదాలకు తావు లేకుండా,పారదర్శకమైన రికార్డులను అందించడమే రాజముద్రతో కూడిన పుస్తకాలు అందించనున్నమన్నరు అందుబాటులో లేనటువంటి రైతులకు వారి ఇంటి వద్దకే వచ్చి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు .

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేష్,వి ఆర్ ఓ రమణ, పంచాయతీ సెక్రటరీలు రజినీస్ రెడ్డి, సిరి బాబు, మహిళా పోలీసు నందిని, , టిడిపి నాయకులు ఎం. బాబుల్ రెడ్డి, కావాలి ఆంజనేయులు, కట్టమీద. ఆంజనేయులు,, జానకిడి బాలాజీ ప్రసాద్ గ్రామ రెవిన్యూసిబ్బంది,సచివాలయసిబ్బందిప్రజాప్రతినిధు లు,ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# అంగరంగ వైభవంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు

## అతిరథ మహారథుల శుభాకాంక్షలతో పండుగ వాతావరణం







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రజాప్రతినిధులు:**
ఏలూరు జిల్లాకొయ్యలగూడెం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈవేడుకలకుపోలవరంనియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకుపుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. వేదిక ప్రాంగణం మొత్తం పూల అలంకరణలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అతిరథ మహారథుల రాకతో కార్యక్రమం మరింత వైభవోపేతంగా మారింది. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకలు ప్రజల హర్షధ్వానాల మధ్య కొనసాగాయి.

పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. వైద్య శిబిరాల్లో నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. రక్తదాన శిబిరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలతో మార్కెట్ యార్డ్ ఆవరణ కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సరళమైన స్వభావాన్ని మరోసారి నిరూపించారు.

ప్రజలఆరోగ్యపరిరక్షణపై తన నిబద్ధతను చాటుతూ, పుట్టినరోజు సందర్భంగా అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అంబులెన్స్ సేవలు పోలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసరసమయాల్లో ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనంతరం మహిళల్లో సాంస్కృతిక స్ఫూర్తిని, సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. మహిళల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి, క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యేచిర్రిబాలరాజు మాట్లాడుతూ,**
"ప్రజల ప్రేమాభిమానాలే నాకు నిజమైన పుట్టినరోజు కానుక. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాను. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు మీ అందరి సహకారం అవసరం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఎస్టి కమిషన్ చైర్మన్ జవహర్, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ,మాజీ ఎంపీ మాగంటి బాబు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జనసేన జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ చౌటుపల్లి విక్రమ కిషోర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,టిడిపినాయకులుదాకారపుకృష్ణ,కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు, మన్నిడి సాయిబాబా, పారేపల్లి రామారావు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్లు, కోటమి పార్టీలో మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజలు, కోటమ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి పై విచారణ చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ..!


- విచారణ చేపట్టని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య
- సామాన్య ప్రజలకేనా రూల్స్ ?అధికారులకు వర్తించవా ?
- 3 నెలలు కావస్తున్నా విచారణ జరగలేదు

**జనసముద్రం న్యూస్ : జనవరి 8**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజల సంక్షమం కోసం పనిచేస్తుంది. ఇందులో భాగంగా క్షత్రస్థాయిలో అధికారుల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం నుండి ఏ పథకాలు అయినా ప్రజలకు చేరాలంటే ప్రత్యేక నియమ నిబంధనలతో రూపొంది ప్రజాక్షత్రంలోకి వెళ్తాయి.

అప్పుడు ఆ సేవలు పథకాలు ప్రయోజనాలు పొందాలంటే ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు చెప్పే నియమ నిబంధనలు పాటిస్తూ పొందుతారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని వివిధ రకాల చట్టాలు జీవోలు సర్కులర్లు రూల్స్ అందరికీ సమానంగా వర్తించేలాగా ఉంటాయి. వీటికి ఎవరూ అతీతులు కాదు సామాన్యులు ఎవరైనా రూల్స్ పాటించాలని అధికారులు చెబుతారు. మరి అధికారులే చట్టాలను పాటించకపోతే ఎలా? అలాంటి సంఘటనే పెద్దపల్లి జిల్లాలోవెలుగులోకివచ్చింది. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామ గ్రామ పంచాయతీ కార్యదర్శి తూముల రవి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 43 (8) ప్రకారం 43(8) ప్రకారం గ్రామ పంచాయతీలో స్థానికంగా నివసిస్తూ విధులు నిర్వర్తించాలి. ప్రస్తుతం వారు పెద్దపల్లి పిన్ కోడ్ 505172జిల్లాప్రధానకార్యాలయంలోనివసిస్తున్నార ని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 43(8) ప్రకారం, తమ విధులు నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీలోనే నివసించాలని స్పష్టమైన సూచనలు ఉన్నాయి.






అయితే, శ్రీరాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నివసించడం లేదని వారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నివసిస్తున్నారు.

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో నివసించి విధులు నిర్వర్తించాలని మార్గదర్శకాలు ఉన్నాయి. అంతే కాకుండ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం, పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలోనే నివసించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన మెమో నెం.A1/32/2020,తేదీ:05022020.చట్టపరమైన చర్యలు తీసుకోవలని సోషల్ వర్కర్,స.హ. చట్టంకార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ తేదీ 25 సెప్టెంబర్ 2025 రోజున కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణహైదరాబాద్‌కి ఫిర్యాదును పంపించడంతో అధికారులు మెమో.నెం.సిపిఆర్ఆర్ఇ-డి3/ఈఎస్-ఎస్‌టి/సిఎమ్‌పిటి/4/2025,Dated:10.10.2025 . అను లేఖను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు , జిల్లా పంచాయతీ అధికారి కి పంపించారు. అట్టి లేక పంపించి 3 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి పై ఎలాంటి విచారణ చేయలేదు. ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**పెద్దపల్లి జిల్లాలో సామాన్యులు అధికారులపై ఫిర్యాదులు చేస్తే చర్యలు శూన్యం**

స.హ.చట్టంకార్యకర్తసోషల్‌వర్క్‌బొబ్బిలిసత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సామాన్యులు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులపై ఫిర్యాదులు ఇస్తే ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాలయాపనే పనిగాపెట్టుకున్నారని నెలలు గడిచినా సంవత్సరాలు గడిచిన పరిష్కారం కావడం లేదని తాను చేసిన ఫిర్యాదు పై 3 నెలలు కావస్తున్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఎలాంటి చర్యలు తీసుకోలేదని తన ఫిర్యాదు పై ఆర్టిఐ దరఖాస్తు చేసిన జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పౌర సమాచార అధికారి సీనియర్ అసిస్టెంట్ శిల్పారెడ్డి 30 రోజులు గడిచిన ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదనిపూర్తిగాఅధికారులనిర్లక్ష్యంజరుగుతుందని తెలిపారు.

**రాజకీయ నాయకులు మాజీ రాజకీయ నాయకులు అధికార ప్రజాప్రతినిధులు చెప్పగానే చర్యలు**

జిల్లా వ్యాప్తంగా సామాన్య ప్రజల నుండి పలు ఫిర్యాదులు పలు సమస్యలు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న ఎలాంటి చర్యలు జరగడంలేదని రాజకీయ నాయకులు అధికార ప్రజా ప్రతినిధులు చెప్పగానే చర్యలు జరుగుతున్నాయని పెద్దపల్లి జిల్లా ప్రజల నుండి ఆరోపణలు , విమర్శలు వస్తూనే ఉన్నాయి. చట్టానికి ఎవరు అతీతులు కాదని , ప్రభుత్వ నిబంధనలు అందరికీ సమానమేనని ఇప్పటికైన ఉన్నతాధికారులు గుర్తించి ఫిర్యాదులపై పారదర్శకంగా వ్యవహరించాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# 69వ SGF అండర్17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు.

**పినపాక, జనవరి 8,జనసముద్రం న్యూస్.**
రెండో రోజు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లు.
తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.



ఉదయంసెషన్‌లోమధ్యప్రదేశ్ 5040తో పంజాబ్‌పై, విద్యాభారతి 5540తో కేవీఎస్‌పై, ఒడిశా 5243తో చండీగఢ్‌పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 7043తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి6046తోసీఐఎస్‌సీఈనుమట్టికరిపించింది. తెలంగాణ జట్టు 4640తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 4035తో ఢిల్లీని, మహారాష్ట్ర 4134తో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 3422 తేడాతో ఉత్తరాఖండ్‌పై గెలుపొందింది. మధ్యాహ్నం సెషన్‌లో హర్యానా 7125తో కేవీఎస్‌పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 5235తో ఎన్వీఎస్‌ను, మణిపూర్ 4934తో జార్ఖండ్‌ను, సీబీఎస్ఈ 3935తో పశ్చిమ బెంగాల్‌ను ఓడించాయి. గుజరాత్ 3832తో జమ్మూ & కాశ్మీర్‌పై, కేరళ 3935తో సీబీఎస్ఈ వెల్ఫేర్‌పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 3432తో ఛత్తీస్‌గఢ్‌పై విజయం సాధించగా, విద్యాభారతి 4938తో అస్సాం, పంజాబ్ 5934తో ఎన్వీఎస్‌పై ఘన విజయాలు సాధించాయి. రెండో రోజు మ్యాచ్‌లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపుణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. నిర్వాహకులు తెలిపారు, రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి.

# అధ్వానంగా మారిన రావులపల్లి ఎక్స్ రోడ్ మానాపురం రోడ్లు.

**జనవరి 8 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి సూర్యాపేట జిల్లా :**
తుంగతుర్తి మండల పరిధిలో ఉన్నటువంటి రావులపల్లి ఎక్స్ రోడ్ తండా మరియు మానాపురం రహదారులు ప్రస్తుతం అధ్వానంగా తయారై గుంతల సమయంలో ఏర్పడడంతో ప్రయాణికులు అదేవిధంగా స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత ప్రభుత్వం హయాంలో తుంగతుర్తి నుంచి మేనేకుంట తండ వరకు డబల్ రోడ్డుకు సాంక్షన్ నోసుకొనే ఈరోజు వరకు డబల్ రోడ్డు డబల్ రోడ్డు హామీ ఇచ్చి ఈరోజు వరకు డబల్ రోడ్డు వేయకపోవడం శోచనీయం అయితే ప్రభుత్వం మారిన పరిస్థితులు మారలేదని రోడ్డు మారలేదని స్థానికులు ప్రజలు వాపోతున్నారు ప్రస్తుతం తుంగతుర్తి జాతీయ రహదారి నుంచి వెలుగు పల్లి తుంగతుర్తి వెంపటి రహదారి నుంచే రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు సాంక్షన్ ఒది రహదారి వెంబడి చెట్లు తొలగించడం కొంతవరకు మరో పోయడం జరిగింది.

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని స్థానికులు వాపోయారు ప్రభుత్వం మారిన రోడ్డు పరిస్థితి మారలేదన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుని పట్టించుకోని ఎక్స్ రోడ్ తండా వరకు డబల్ రోడ్డు వేయాలని ప్రజలు వాపోతున్నారు రోడ్డుపై గుంతలు పూడ్చాలని మరమ్మతులు చేయాలని సూచించారు ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించడం అరచేతిలో



పెట్టుకుని ప్రయాణించవలసిస్తుందని ఆటోలు ద్విచక్ర వాహనదారులుఎప్పుడుఎక్కడప్రమాదాన్నిగురవుతున్నారని భయా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రహదారికి మరమ్మత్తులు చేపట్టి డబల్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు కాస్త ఉన్న శాసనసభ్యులు మందులు డబల్ రోడ్డు విస్తరణ వెంటనే చేపట్టాలని అట్టి సంబంధిత అధికారులకు సూచన చేయాలని కోరుతున్నారు కాని కాంట్రాక్టర్లు బిల్లులు రావడం లేదని సాకుగా చూపిస్తూ ఏదో కొద్ది మొత్తంలో మొరం పోసి సగం చేశారు భారీ వర్షాలకు ఈ రోడ్డు మొత్తం శిథిలమైపోయిందని ప్రజలు వాపోతున్నారు కాబట్టి ఈ రోడ్డును రావులపల్లి ఎక్స్ రోడ్ తండా వరకు వేయాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు

# ప్రజల సమస్యలు ప్రభుత్వం ముందు ఉంచడంలో పత్రికలు ముందుంటాయి

## జనసముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కమాన్ పూర్ తాహాశీల్దార్ వాసంతి



**జనసముద్రం న్యూస్ : జనవరి 8 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్):**
కమాన్ పూర్ మండల తాహాశీల్దార్ కార్యాలయంలో గురువారం రోజు తాహాశీల్దార్ వాసంతి జన సముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల యొక్క ఏ సమస్యలైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రధానంగా పత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తాయని నలువైపులా ఎక్కడ ఏం జరిగిన అనేక విషయాలు పత్రికల ద్వారానే తెలుస్తాయని వారు తెలిపారు

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, జనసముద్రం న్యూస్ పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిలుగులు గ్రామంలో పరిశుద్ధ కార్మికుల కష్టాలు





- మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు
- ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఆవేదన

**ఎల్కతుర్తి జనవరి 08(జనసముద్రం)హనుమకొండ జిల్లా :**
ఎల్కతుర్తి మండలం జిలుగులు గ్రామంలో పనిచేస్తున్న పరిశుద్ధ (స్వచ్ఛత) కార్మికులు మూడు నెలలుగా వేతనాలురాకతీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్నప్పటికీ జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని కార్మికులు వాపోతున్నారు.

వేతనాలు రాకపోవడంతో ఇంటి అద్దె, పిల్లల చదువులు, నిత్యావసరాలు, వైద్య ఖర్చులు భరించలేక పోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సమయానికి వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే మూడు నెలల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, వేతనాలసమస్యత్వరగాపరిష్కరించకపోతేఉన్నతాధికారుల ను ఆశ్రయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గ్రామ పరిశుభ్రత పనులను కొనసాగించేందుకు ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# బ్రాహ్మణులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన

## గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం.


**జనసముద్రం న్యూస్ జనవరి 8**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం :**
.బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో గోదావరి హారతి అర్చకులుగా పనిచేస్తున్న బ్రహ్మశ్రీ దీక్షిత్ సాయి కళాధర్ శర్మ పై మూడు రోజుల క్రితం కొందరు దుండగులు పథకం ప్రకారం దారుణంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు & భద్రాద్రి బ్రాహ్మణ సంఘం పురోహితులు తీవ్రంగా ఖండించారు.


పరుష పదజాలంతో దూషిస్తూ చాలా ఘోరంగా పిడుగులతో దాడిచేశారని, ఇటీవలబాసరలో అర్చకులపై దాడి జరగటం ఇది మూడవ సంఘటన వరుస సంఘటనలతో బాసరలో పేద పండితులు అర్చకులు బ్రాహ్మణులు భయభ్రాంతులకు లోను అవుతున్నారు. తాజాగా జరిగిన దాడిలో బ్రహ్మశ్రీ దీక్షిత్ సాయి కళాధర్ శర్మ పై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఎంత ప్రాధేయపడ్డ వినకుండా పైశాచికంగా దాడి చేయడం పట్ల నిరసన వ్యక్త0చేస్తున్నట్లు బ్రాహ్మణ సంఘ నాయకులు తెలిపారు. ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర డిజిపి గారైన శివధర్ రెడ్డి గారు వెంటనే స్పందించి నేరస్తులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకొని బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని బ్రాహ్మణ సంఘం వారు కోరారు.





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అతివేగంతో చెట్టును ఢీ కొట్టిన కారు.





- నలుగురు విద్యార్థులు మృతి. ఒక విద్యార్థిని పరిస్థితి విషయంగా ఉంది.
- ప్రమాదానికి అతివేగం కారణమా లేక తెల్లవారుజామున ఉండడంతో డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నారా.
- అనే కోణంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.
- చలికాలంలో పొగ మంచు ఎక్కువగా ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.



**శంకర్ పల్లి (జనసముద్రం న్యూస్,జనవరి08):**
మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు దుర్మరణం చెందారు గాయపడిన నక్షత్ర అనే విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రోజున తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది.

అతివేగం నలుగురు వర్సిటీ విద్యార్థుల ప్రాణాలను బలిగొంది. మీర్జాగూడ సమీపంలో ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల సమాచారం ప్రకారం.. విద్యార్థులంతా మోకిల వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

తెల్లవారుజామున సమయం కావడంతో రహదారి నిర్మానుష్యంగా ఉంది. మీర్జాగూడ మలుపు వద్ద కారు అతివేగంతో ఉండటం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం నేరుగా వెళ్లి చెట్టును ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఇంజిన్ లోపలికి చొచ్చుకుపోవడం తో విద్యార్థులు కారులోనే ఇరుక్కుపోయి ప్రాణాలు విడిచారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం ఆసుపత్రిలో ఆమెకి చికిత్స అందుతోంది. మృతులలో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీ విద్యార్థులు కాగా, ఒకరు ఎంజీఐటీ విద్యార్థిగా గుర్తించారు. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌లుగా పోలీసులు ధృవీకరించారు.

ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన యువకులు ఇలా అకాల మరణం చెందడంతోఆయాకళాశాలల్లో,మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. ప్రమాద సమాచారం అందుకున్న మోకిల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇరుక్కుపోయిన మృత దేహాలను వెలికితీయడానికి గ్యాస్ కట్టర్లను, జెసిపి ని వాడాల్సి వచ్చింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సమీపంలోనిచేవెళ్లప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికిఅతివేగంకారణమాలేకతెల్లవారు జామున ఉండటంతో డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకున్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విచారణ తర్వాత ప్రమాదానికి గల పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. కాగా ప్రస్తుతం చలికాలం కావటంతో ఉదయం పొగమంచు ఎక్కువగా ఉంటుందని ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగరవేయాలిమాజీ హోంమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి



**శంకర్ పల్లి, (జనసముద్రం న్యూస్, జనవరి08):**
చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని మాజీ హోంమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సిటిజన్ ప్యాలెస్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షత వహించారు.

**ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,**
బలమైన నాయకత్వం, క్రమశిక్షణ గల క్యాడర్, ప్రజా బలం ఉన్న శంకర్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బిసొల్లా శ్రీధర్, సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాలకృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రవి, శ్రీకాంత్ గౌడ్, ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి, పోచయ్య, శంకర్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన గ్రామ సర్పంచ్

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిది : బద్దం హరిత కృష్ణారెడ్డి

**శంకర్ పల్లి (జనసముద్రం న్యూస్, జనవరి 08):**
శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన మాజీ డిప్యూటీ సర్పంచ్ పసలాది మంగమ్మ సత్యనారాయణ గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ హరిత కృష్ణారెడ్డి మాట్లాడుతూ,**
ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సంక్షేమ పథకాలుపేదలజీవితాల్లోవెలుగులు నింపుతున్నాయని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసినందుకు మాజీ డిప్యూటీసర్పంచ్ పసలాది మంగమ్మ సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, గ్రామ సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,



గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఘనంగా నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రాం

- అంబేద్కర్ చౌరస్తా నుంచి కార్మెల్ స్కూల్ వరకు అవగాహన ర్యాలీ
- ముఖ్య అతిథులుగా సీఐ పులి రమేష్,ఎస్సై అకినపెల్లి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు
- ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు హెల్మెట్ తప్పనిసరి ట్రాఫిక్ నియమాలు పాటిద్దాంజీవితం అమూల్యం జాగ్రత్తగా వాహనం నడపండి అనే నినాదాలు చేస్తూ -ప్రజలను చైతన్యపరిచారు.




**ఎల్కతుర్తి జనవరి 08(జనసముద్రం)హనుమకొండ జిల్లా :**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల్లో రవాణా నియమాలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ పులి రమేష్,ఎస్సైఅకినపెల్లిప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. వీరితో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, అల్టిట్యూడ్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి కార్మెల్ స్కూల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు హెల్మెట్ తప్పనిసరి ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.జీవితం అమూల్యం జాగ్రత్తగా వాహనం నడపండి వంటి నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.ర్యాలీ అనంతరం జరిగిన సభలో సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు వేగవంతమైన డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్‌మరియుసీటుబెల్ట్‌వినియోగంలేకపోవడమేన ని తెలిపారు.

ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.ఎస్సై అకినపెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులే రోడ్డు భద్రతపై సమాజాన్ని చైతన్యపరిచే రాయబారులని పేర్కొన్నారు.

చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పోలీసులు ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై పలు సూచనలు అందించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వాడాలి, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపరాదని సూచించారు.నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని పోలీస్ అధికారులు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాల ను పూర్తి చేయాలి

## ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి.:-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జనవరి 08:**
కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మదనపల్లి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై... పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో... పింఛన్ల పంపిణీ, గ్రామపంచాయతీ సేవలు, ఆర్టీసీ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలు, తదితర సేవలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు, ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా మదనపల్లె కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సంతృప్తి కరస్థాయిలో సేవలు అందించాలనిప్రజలనుంచితీసుకున్నఅభిప్రాయాలను సమీక్షించుకొనినిర్దేశించినలక్ష్యాలనుచేరుకోవాలన్నా రు. ఎమ్మెస్ ఎంఈ పార్కుల ఏర్పాటులో భూ సమీకరణ పెండింగ్లో ఉంటే వెంటనే దానిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram